ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం 16
ఆదివారం 20 ఆగస్టు 2017





ఇబ్బందుల్లో ఇంటిదీపం

- ఇటు ఇల్లు.. అటు ఆఫీసు
- బతుకు పోరాటంలో బహుముఖ పాత్ర
- కనిపించని ఒత్తిడితో మహిళల సతమతం
- అనారోగ్యం బారిన పడుతున్న స్త్రీలు
- మానసికోల్లాసంతోనే రుగ్మతలు దూరం

'ఇల్లాలు ఇంటికి దీపం..' ఇందులో సందేహమే లేదు.. అనుమానం అవసరమే లేదు. అతిశయోక్తి ఎంతమాత్రమూ కాదు.. కుటుంబ బరువు మోయాల్సింది పురుషుడైతే.. ఇంటి బాధ్యత మొత్తం ఇల్లాలిదే. అయితే.. మారిన పరిస్థితుల నేపథ్యంలో కుటుంబ బరువును సైతం నెత్తినెత్తుకునే మహిళలకు కొదవే లేదు. ఏకకాలంలో రెండు బాధ్యతలను నిర్వర్తించే క్రమంలో ఇంటి దీపం ఇబ్బందుల్లో కూరుకుపోతోంది..! రెంటికీ న్యాయం చేసే ప్రయత్నంలో తాను కొవ్వొత్తిలా కరిగిపోతోంది..! తనకు తెలియకుండానే ఒత్తిడి అనే సాలెగూడులో చిక్కుకుపోతోంది..!

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

16

జిల్లా అంతటా వర్షం

- సగటున 3.2సెంటీమీటర్ల వర్షపాతం
- పెనుబల్లి, సత్తుపల్లిలో అత్యధికంగా ఐదు సెంటీమీటర్లు
- మున్నేరుకు పెరిగిన వరద



ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు



డెంగ్యూ డేంజర్

- రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమం
- పూర్తిస్థాయిలో నియంత్రణకు కార్యాచరణ కరవు
- మొక్కుబడిగా సాగుతున్న దోమల నివారణ కార్యక్రమాలు

తస్మాత్ జాగ్రత్త.. జిల్లాలో డెంగ్యూ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ జ్వరాల్లో జిల్లా మొదటిస్థానంలో ఉన్నట్లు తాజా గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ లెక్కల ప్రకారం గత కొన్నేళ్లుగా జిల్లాలో డెంగ్యూ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది. గత సంవత్సరం 1,215 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 184మంది డెంగ్యూ భారిన పడినట్లు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. పూర్తిస్థాయిలో దోమల నివారణ, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడం వల్లే ఈ మహమ్మారి విజృంభిస్తోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

-ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

11



దోమలు వృద్ధికి ఇలాంటి అశుభ్రతే కారణం

ప్రక్షాళనకు శ్రీకారం

- రెవెన్యూశాఖపై వస్తున్న ఆరోపణలపై చర్యలు
- త్వరలో తహసీల్దార్ల బదిలీలకు యోచన
- పనితీరు ఆధారంగానే మండలాల కేటాయింపు ?
- కసరత్తు చేస్తున్న జిల్లా కలెక్టర్

11

'సత్తుపల్లిలో నకిలీ పాస్ పుస్తకాలు.. ఎర్రుపాలెంలో ఓ తహసీల్దారు ఏకంగా ప్రభుత్వ భూమికి పట్టా పంపిణీ.. వేంసూర్‌లో పాసుపుస్తకాల మంజూరులో అవినీతి ఆరోపణలు.. కామేపల్లి మండలంలోనూ ఓ తహసీల్దారు అవగాహనా రాహిత్యంతో పట్టాపుస్తకాల రద్దు'.. ఇవన్నీ ఇటీవలి కాలంలో రెవెన్యూశాఖను అప్రతిష్ట పాలు చేసిన సంఘటనలు.. ఈ నేపథ్యంలో త్వరలో జరగనున్న భూసమగ్ర సర్వే... రికార్డుల ప్యూరిఫికేషన్ పనులు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా రెవెన్యూశాఖ ప్రక్షాళనకు కలెక్టర్ సన్నద్ధం అవుతున్నట్టు సమాచారం. ఈ క్రమంలో తహసీల్దార్ల బదిలీలకు కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.

- ఖమ్మం కలెక్టరేట్

ఠాణాల్లో సెటిల్మెంట్లు!

- కోర్టు మెట్లెక్కుతున్న బాధితులు
- జిల్లాలో ఇద్దరు హెచ్ఎస్ఓలపై చర్యలకు హైకోర్టు ఆదేశం

6

పాఠశాలలకు ఆర్ఎంఎస్ఏ నిధులు విడుదల



కొత్తగూడెం అర్బన్: రాష్ట్రంలోని 5,369 ఉన్నత పాఠశాలలకు రాష్ట్రీయ మాధ్యమిక సర్వశిక్ష అభియాన్ పథకం కింద 2017-18 సంవత్సరానికి రూ. 28. 195కోట్లు విడుదల చేస్తూ రాష్ట్రవిద్యాశాఖ కమిషనర్ (ఆర్‌సీ నెం: 5,689) ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను సవరిస్తు కేంద్ర మానవ వనరులశాఖ కొత్తమార్గదర్శకాలను అమలుచేయాలని రాష్ట్ర విద్యాశాఖకు సూచించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అన్ని పాఠశాలలకు నూతన మార్గదర్శకాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 109 ఉన్నత పాఠశాలలకు ఒక్కొక్కదానికి రూ. 50వేల వంతున రూ.54. 50లక్షలు మంజూరు చేసింది. దీంతోపాటు ఈ నిధులను ఏ విధంగా ఖర్చు చేయాలో మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒక్కొక్క పాఠశాలలకు మంజూరు చేసిన రూ. 50వేలలో సైన్స్, గణితం, సోషల్ కిట్లు, ప్రయోగశాల పరికరాలు, రసాయనాలు, ఆర్‌వోటీ,ఎల్‌సీడీ, ప్రాజెక్టు, వైఫై, హార్డ్‌డిస్కుకోసం రూ.20వేలు ఖర్చు చేయాలని సూచించారు. రూ.ఐదు వేలు పుస్తకాల కొనుగోలు, మాసపత్రికలు, దినపత్రికలు, స్పోర్ట్స్ పరికరాలు ఇతరత్ర వాటికోసం కొనుగోలు చేయాలని ఆదేశించారు. మంచినీరు, విద్యుత్, ఇంటర్నెట్, డిజిటల్ తరగతులు, కాంటిజెన్సీ తదితర వాటికోసం రూ.25వేలు ఖర్చు చేయాలని తెలిపింది. ఈ నిధుల వ్యయంలో రూ. 500లకు మించితే చెక్కు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.

నిత్యం సర్పార్చన.. మణుగూరు శివాలయం ప్రత్యేకత



మణుగూరు రూరల్: భద్రాద్రి కొత్తగూడెం మునిసిపాలిటీ పరిధిలోని పాత మణుగూరు ప్రాంతంలో ఉన్న శివాలయం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఆలయంలోని శివలింగాన్ని కాకతీయులు ప్రతిష్టించిందిగా ప్రసిద్ధి. ఆలయంలోని శివలింగం మహిమగల శివలింగంగా ప్రాచుర్యం పొంది భక్తుల పూజలనందుకొంటోంది. గతంలో ఈ ఆలయంలోని శివలింగం వద్దకు ప్రతీ సోమవారం నాగుపాము వస్తూండేదని పెద్దలు చెపుతుండగా.. ఇప్పటికి నాగుల చవితిన నాగుపాము వస్తుంటుందని భక్తుల నమ్మకం. కాకతీయుల కాలంలో నిర్మించిన రామప్ప దేవాలయం, వేయిస్థంబాల గుడి, కూసుమంచిలోని శివాలయాలతో పాటు మణుగూరు నీలకంఠేశ్వర ఆలయ శివలింగాన్ని ఒకేసారి కాకతీయ రాజులు ప్రతిష్టించారని నాటి పెద్దలు చెబుతుండేవారు. కాకతీయులు శివలింగాన్ని ప్రతిష్టించగా.. శివలింగానికి నిత్యం పూజలు చేసేవారని.. కాలక్రమేన ఆ శివలింగం భూమిలోకి కూరుకు పోయింది. ఒకే గర్భగుడిలో శివలింగంపై మరో శివలింగం ఉండటం ఈ ఆలయ ప్రత్యేకత.

స్నేహితుడి స్ఫూర్తిగా

ఉద్యోగం సాధించా

తోట నాగరాజు, ఎస్ఐ , ఏన్కూరు



ఇంటర్వ్యూ Interview

- ఏన్కూరు

ఎస్ఐగా పనిచేస్తున్న తన స్నేహితుడిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి మేలు చేయాలనే తపనతో పోలీసుశాఖలో ఎస్ఐ ఉద్యోగం సాధించాడు ఆయువకుడు. రైతు కుటుంబంలో పుట్టి తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా వ్యవసాయ పనులు చేస్తూ మరోవైపు కష్టపడి చదివి ఉద్యోగం సాధించి ఆదర్శంగా నిలిచాడు ఏన్కూరు ఎస్ఐ తోట నాగరాజు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఆత్మీయ పలకరింపు విశేషాలు ఇవీ..

రైతు కుటుంబం

వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలం నేరెళ్ల మా సొంతూరు. తల్లిదండ్రులు రాజేందర్, లక్ష్మీ. మాది రైతు కుటుంబం. తమ్ముడు రాకేష్ ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు.

చదువుల నేపథ్యం

తన స్వగ్రామమైన నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదోతరగతి వరకు చదివాను. సమీప గ్రామమైన అంబాలలో ఆరునుంచి పదోతరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివాను. హన్మకొండలో ఇంటర్, డిగ్రీ(బీఎస్సీ) పూర్తిచేశాను. ఆతర్వాత పోలీసుకానిస్టేబుల్‌గా కొన్నిరోజులుగా పనిచేశాను. సిక్‌లీవ్‌పై వెళ్లి ఎస్ఐగా పనిచేస్తున్న తన స్నేహితుడు కిరణ్‌ను ఆదర్శంగా తీసుకొని ఎస్ఐ ఉద్యోగానికి పరీక్ష రాసి ఉద్యోగం సాధించాను.

ట్రైనీ ఎస్ఐగా ముదిగొండలో..

శిక్షణ అనంతరం 2016లో ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా ఆరునెలలపాటు పనిచేశాను. ఆతర్వాత అదే సంవత్సరం సెప్టెంబర్ రెండోతేదీన ఏన్కూరు మండల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించాను.

పైరవీలకు తావు లేదు

పైరవీలకు తావులేకుండా ప్రజలు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలు చెప్పుకోవాలన్నారు. పేదప్రజలకు, సమాజానికి పోలీసుశాఖ ద్వారా న్యాయం జరిగేలా చూడటమే నా లక్ష్యం. మండలంలో గుడుంబా, గుట్కా, రేషన్ బియ్యం తరలింపు తదితర వాటి పూర్తి నియంత్రణకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. ప్రధాన సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేశాం.

- కాళ్లుకోల్పోయిన వారికి ఆపన్నహస్తం
- సేవా దృక్పథాన్ని అలవర్చుకున్న న్యాయవాది
- ఏటా ఉచితంగా కృత్రిమ అవయవాల అందజేత
- రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా సామాజిక కార్యక్రమాలు
- ఎబోసెల్ఫ్ అవార్డుతో సత్కరించిన అంతర్జాతీయ సేవా సంస్థ



తరగతి గదిని ప్రారంభిస్తూ..



మానవతావాది మల్లాది

సంపాదించిన దాంట్లో దానాలకు కొంత కేటాయిస్తున్నారు మల్లాది వాసుదేవరావు. సన్నిహితులంతా ఆయన చేతికి ఎముక లేదంటుంటారు. వృత్తిరీత్యా అడ్వొకేట్ అయిన ఈ దానశీలి తల్లిదండ్రుల నుంచి సేవాభావాన్ని పునికిపుచ్చుకొన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ పరుల సేవలో ఆనందాన్ని వెతుకుతున్నారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందజేస్తూ నడక నేర్పుతున్నారు. బడుల్లో సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు.

ఖమ్మం స్పోర్ట్స్

యాచకులకు పైసా విదల్చని ఈ రోజుల్లో కాళ్లు కోల్పోయిన వారికి నేనున్నానంటూ ఆపన్నహస్తం అందించే వ్యక్తి మల్లాది వాసుదేవరావు. అనుకోకుండా జరిగే ప్రమాదాలవల్ల, డయాబెటిక్ ప్రభావంవల్ల కొందరు కాళ్లు కోల్పోతుంటారు. రెండు కాళ్లు ఉంటే సరే ఒక్కకాలు లేకపోయినా వారు పడే బాధ వర్ణనాతీతం. అలాంటివారి బాధలు తీర్చడానికి ఖమ్మం నగరంలోని ఒక లింబ్‌సెంటర్‌ను ఏర్పరిచి కాళ్లు కోల్పోయినవారికి కృత్రిమ కాళ్లను అందజేయడం ప్రారంభించారు. గతంలో ఎవరికైనా ప్రమాదం జరిగి కాలు కోల్పోతే రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్‌లో ఉన్న సవాయ్ మాన్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్ ద్వారానే కృత్రిమ కాళ్లను అందించేవారు. అక్కడికి ఎన్నో వ్యయప్రయాసలతోవెళ్లి కృత్రిమ కాలును అమర్చుకొని వచ్చేవారు. అలాంటి బాధలులేకుండా రోటరీక్లబ్ సహకారంతో ఖమ్మం నగరంలోనే కృత్రిమ కాళ్లను అందించాలనే ఆలోచన మల్లాది వాసుదేవరావుకు వచ్చింది.

ఇతర సామాజిక కార్యక్రమాల్లో సేవలు

రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా ప్రభుత్వ ఆసుపత్రులకు అధునాతన యంత్రపరికరాలు అందించడం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మరుగుదొడ్లు నిర్మించడం బెంచీలు అందించడం, శుభ్రమైన నీటిని అందించే పరికరాలు ఇవ్వడం, పాఠశాలల్లో మొక్కలు పంపిణీచేయడం తదితర కార్యక్రమాల్ల చురుగ్గా పాల్గొంటూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు.

స్వతహాగా న్యాయవాది

భద్రాచలం సమీపంలోని యటపాక పంచాయతి పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన మల్లాది వాసుదేవరావు వ్యవసాయ కుటుంబంనుంచి వచ్చారు. తల్లిదండ్రులు విశ్వనాథం, ప్రభావతమ్మ అడుగుజాడల్లో నడిచి పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. న్యాయవాద వృత్తిని నిర్వహిస్తూనే సామాజిక ప్రవృత్తిని బాధ్యతగా తీసుకొన్నాడు. రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవలే సర్వీస్ ఎబోసెల్ఫ్ (చేయాల్సిన దానికంటే ఎక్కువ సేవ) అవార్డును అందుకున్నారు.

భూదానంలోనూ ముందే..

తండ్రి విశ్వనాథం 70వ దశకంలో జటాయుపాకం మండపానికి ఐదు ఎకరాలు, హరితకాలనీకి నివాసానికి సుమారు పది ఎకరాలు విరాళంగా ఇస్తే ఆయన కోవలోనే మల్లాడివాసుదేవరావు 1975-76లో గిరిజను కాలనీకి యాదువుల, బీసీ కాలనీకిసుమారు 20 ఎకరాలు భూమిన దానంచేశారు.

పలురకాల బాధ్యతలు

న్యాయవాదవృత్తిని కొనసాగిస్తూ పేదవారికి తక్కువ ఖర్చుతో న్యాయసంబంధిత సహాయం చేస్తూ రోటరీ ఇంటర్రేనషనల్ క్లబ్‌కు గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టేబుల్‌టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా క్రీడారంగానికి తన సేవలను అందిస్తున్నారు. గతంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేసిన అనుభవం ఉండడంతో పేదప్రజలకు తక్షణ అవసరమైన న్యాయసలహాలను ఉచితంగా ఇస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.




కాలనీకి భూమిని విరాళంగా అందజేసిన సందర్భంలో...



మల్లాది ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లు

మినీ లోకం



ఆర్టీఏ కార్యాలయంలో మొరాయించిన సర్వర్



కిక్కిరిసిన రవాణాకార్యాలయం

కమాన్‌బజార్, ఖమ్మం: రవాణాశాఖ కార్యాలయంలో శనివారం సర్వర్ మొరాయించింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరస నాలుగు రోజులు సెలవులు వెంటనే రెండు రోజుల పాటు వర్షాలు రావటంతో కార్యాలయానికి వివిధ సేవల కోసం వచ్చే వాహనదారులు రాని పరిస్థితి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావటంతో శనివారం లబ్ధిదారులు వివిధ సేవల నిమిత్తం కార్యాలయానికి వచ్చారు. స్లాట్ విధానం కావటంతో మధ్యాహ్నం 12 గంటలలోపు జీరో కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంది. అయినా అప్పటివరకు సర్వర్ పనిచేయక పోవటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అందరికి ఒకే సమయం కావటం సిబ్బంది కొరత ఉండటంతో లబ్ధిదారులు ఉదయం నుంచి నిల్చోలేక ఇబ్బందులు పడ్డారు.

డ్రైవర్ల ఎంపిక ప్రక్రియ పరిశీలన

శిక్షణకు దరఖాస్తుచేసుకున్న 46మంది కానిస్టేబుళ్లు

ఖమ్మం క్రైం: పోలీస్ డ్రైవర్ల ఎంపిక ప్రక్రియను పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ శనివారం పరిశీలించారు. ఇటీవల నూతన జిల్లాలు ఏర్పాటు కావటం తోపాటు పోలీస్ శాఖకు అదనపు వాహనాలు కేటాయించటంతో డ్రైవర్ల కొరత ఏర్పడింది. డ్రైవర్లుగా పనిచేసేందుకు 46 మంది ఆర్మ్‌డ్ కానిస్టేబుళ్లు దరఖాస్తు చేసుకోవటంతో వారికి పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షణనిచ్చారు. శిక్షణ తీరును సీపీ పరిశీలించారు. ఎంవీఐ మోహన్‌గౌడ్ ఏసీపీ ఇస్మాయిల్ , సంజీవ్‌ల ఆధ్వర్యంలో ఈశిక్షణ కార్యక్రమం కొనసాగింది.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎటువంటి ఆరోపణలకు తావివ్వకుండా డ్రైవింగ్ పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు.

మంత్రి తుమ్మలకు జడ్పీటీసీ సభ్యుల పరామర్శ

వైరా: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని నలుగురు మహిళా జడ్పీటీసీ సభ్యులు శనివారం హైదరాబాద్‌లో పరామర్శించారు. ఖమ్మం జిల్లాలోని వైరా, ఖమ్మం రూరల్ జడ్పీటీసీ సభ్యులు బొర్రా ఉమాదేవి, భారతి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక జడ్పీటీసీ సభ్యురాలు జానకీ, మహబూబాబాద్ జిల్లా గార్ల జడ్పీటీసీ సభ్యురాలు మాధవి తుమ్మలను పరామర్శించారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించి త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రి ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆతర్వాత హైదరాబాద్‌లో ఉన్న ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కూడా జడ్పీటీసీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.



మంత్రి తుమ్మలతో జడ్పీటీసీ మహిళా సభ్యులు



సీనియర్ ఫొటోగ్రాఫర్ సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కవిత, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

చావాసంపత్‌కుమార్‌కు సన్మానం

ఖమ్మం కలెక్టరేట్: అంతర్జాతీయ స్థాయి ఫొటోగ్రఫీలో అత్యంత ప్రతిభను కనపరిచి అవార్డులు కైవసం చేసుకున్న ఖమ్మం నగరానికి చెందిన చావా సంపత్‌కుమార్‌ను శనివారం జిల్లా పరిషత్ అధ్యక్షురాలు గడిపల్లి కవిత, ఖమ్మం శాసనసభ్యుడు పువ్వాడ అజయ్‌కుమార్ ఘనంగా సత్కరించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చావా సంపత్‌కుమార్‌ను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన సంపత్‌ను జడ్పీచైర్‌పర్సన్ కవిత, ఎమ్మెల్యే పువ్వాడ అభినందించారు.

21 నుంచి అధికారులకు

మూడు విడతలుగా శిక్షణ

12అంశాల్లో అవగాహన ● జిల్లా సీపీవో రాందాస్ వెల్లడి

ఖమ్మం కలెక్టరేట్: లక్ష్యనిర్దేశం, పర్సనాలిటీ డెవలెప్‌మెంట్, సమయపాలన, ఒత్తిడిని జయించడం, నాయకత్వ లక్షణాలు, బృంద కార్యక్రమాల నిర్వహణ, సమస్యల పరిష్కారం , నిర్ణయాలు తీసుకునే విధానం, కమ్యునికేషన్, ఈ మాడ్యుల్స్ నిర్వహణ, మోటివేషన్, సమాచారహక్కుచట్టం, ఆర్థిక లావాదేవీల నిర్వహణ తదితర అంశాలపై ఈనెల 21నుంచి 3 రోజుల పాటు అధికారులకు, శాఖాధిపతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ముఖ్యప్రణాళికాధికారి (సీపీవో) జడ్ రాందాస్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులకు వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు 12 అంశాలపై అవగాహన కల్పించేందుకు డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ మంత్రిత్వ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో నిర్వహించే ఈ తరగతులకు 21న ఉపాధ్యాయులు, విద్యాశాఖకు అనుబంధ రంగాల అధికారులకు, ఉద్యోగులకు శిక్షణ నిర్వహిస్తారు. 22న ఖమ్మం డివిజనల్ స్థాయి అధికారులకు , 23న ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులకు శిక్షణ తరగతులుంటాయి. డీవోపీటీ సివిల్‌సర్వీసెస్ ఢిల్లీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఈ తరగతులను బోధించనున్నారు. ఈ శిక్షణ తరగతులను ఎట్టిపరిస్థితిల్లోనూ గైర్హాజరు కావద్దని ఇప్పటికే జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.

ఒకటిన పెన్షన్ విద్రోహ దినం

కలెక్టరేట్ ఎదుట ధర్నాకు ఉపాధ్యాయ సంఘాల పిలుపు

ఖమ్మం ఎడ్యుకేషన్: పెన్షన్ విద్రోహ దినాన్ని సెప్టెంబర్ ఒకటిన జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కోరింది. శనివారం ఖమ్మంలోని ఎస్‌టీఎఫ్ కార్యాలయంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు అధ్యక్షతన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెన్షన్ విద్రోహ దినం సెప్టెంబర్ ఒకటి పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరుకావాలన్నారు. అదే రోజున తొమ్మిది గంటలకు ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి భారీ ర్యాలీని కలెక్టర్ కార్యాలయం వరకు జరిపి ధర్నా నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయ, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. ఇటీవలకాలంలో చనిపోయిన రిటైరైన ఉపాధ్యాయులు, ఉద్యోగుల కుటుంబాలు గ్రాడ్యుటీ, పీఎఫ్ లేక పెన్షన్ అందక ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమావేశంలో యుటీఎఫ్ వీరబాబు, టీపీటీఎఫ్ విజయ్, టీఎస్ పీటీఏ బాలకృష్ణ, సంఘాల నాయకులు బుర్రి వెంకన్న, నాగిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం..

రేపు కల్లూరు పంచాయతీ షాపుల వేలంపాట

కల్లూరు: కల్లూరు గ్రామపంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లను సోమవారం ఉదయం 10.30 నిమిషాలకు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచి భరోతు సుజాత, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి తెలిపారు. పంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న షాపుల నెంబర్లు 33 నుంచి 43 వరకు వరుసగా గల షాపులకు వేలం నిర్వహిస్తామని తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు సోమవారం ఉదయం 9 గంటలలోపు రూ.10.000 ధరావత్ చెల్లించి పాల్గొనాలని కోరారు.

నిర్మాణానికి నోచుకోని బత్తులపల్లి సబ్‌స్టేషన్

• స్థల అప్పగింతలో జాప్యమే ప్రధాన కారణం

కల్లూరు: కల్లూరు మండలంలోని బత్తులపల్లి గ్రామంలో ఎన్‌పీడీసీఎల్ సంస్థ తరపున ఈ ఏడాది మంజూరైన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణలో రెవెన్యూశాఖ జాప్యం చేయడంతో ఈవిద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నోచుకోని పరిస్థితి నెలకొంది. కల్లూరులోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 15 గ్రామపంచాయతీలు విస్తరించి ఉండగా వీటి పరిధిలో గృహ వినియోగానికి 16.000 సర్వీసులు, వ్యవసాయానికి సంబంధించి 1300 సర్వీసులు ఉండడంతో విద్యుత్ వాడకం భారంగా మారింది. దీంతో తరచుగా ఈసబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోంది. ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈప్రాంత ప్రజానీకం విద్యుత్ వాడకాన్ని పరిగణలోకి తీసుకొని సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య చొరవతో బత్తులపల్లి గ్రామంలో ఎన్‌పీడీసీఎల్ సంస్థ తరపున 33/11 కేవీ సబ్‌స్టేషన్ మంజూరైంది. దీని నిర్మాణానికిగాను ప్రభుత్వం తరపున ఎకరం స్థలం అవసరమవ్వగా స్థల సేకరణ విషయమై ఆ సంస్థ అధికారులు కలెక్టర్ లోకేష్‌కుమార్‌ను కోరారు. గత మేలో ఎమ్మెల్యే సండ్రతో పాటుగా ఆర్డీవో కుముదినిసింగ్, తహసీల్దార్ నాగుబాయి కలిసి ఆగ్రామంలో స్థలాన్ని పరిశీలించారు. కానీ ఇంతవరకు స్థలాన్ని సేకరించి విద్యుత్‌శాఖకు ఈప్పగించలేదు. దీంతో సబ్‌స్టేషన్ నిర్మాణంలో జాప్యం చోటుచేసుకుంటున్నది. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్ సాంకేతికపరమైన పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. బత్తులపల్లిలో ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటైతే 15 గ్రామాలకు మెరుగైన విద్యుత్ సరఫరా సౌకర్యం కలుగుతుంది. ఎన్‌పీడీసీఎల్ సంస్థ నిబంధనల ప్రకారం ఇప్పటికీ దీని నిర్మాణానికి సంబంధించి గడువు మించిపోయింది.


అధిక లోడ్ కారణంగా సరఫరాకు అంతరాయం కలుగుతున్న సబ్‌స్టేషన్

రెవెన్యూ శాఖ స్థలం అప్పగించకుంటే సబ్‌స్టేషన్ వేరేప్రాంతానికి కేటాయించే అవకాశంవుంది. ఇప్పటికైనా రెవెన్యూశాఖ అధికారులు సత్వరమే స్పందించి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన స్థలాన్ని ఆ సంస్థకు అప్పగించాల్సిన అవసరం ఉంది.

గురుకుల పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం


పిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

కల్లూరు: కల్లూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఈవ్యాక్సిన్ ఇచ్చారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 5297 మంది పిల్లలకు మూడు రోజులపాటుగా వ్యాక్సిన్ వేయాల్సి ఉండగా 4486 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశామని వైద్యాధికారి మాధవి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.శ్రీలత, హెచ్‌వో పెదపుల్లయ్య, ఏఎన్‌ఎంలు కె.భారతి, జి.నాగమ్మ, స్టాఫ్ నర్స్ పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు జహీదాబేగం, లిల్లీ జోన్, ఆశా కార్యకర్తలు సునీత, జమలమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ కానిస్టేబుల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

తల్లాడ: మండలపరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన శిక్షణ కానిస్టేబుల్ పగిడిపల్లి హరీష్ ఆధ్వర్యంలో శనివారం గొల్లగూడెం పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణంలోని పిచ్చిమొక్కలను తొలగించి రహదారిని శుభ్రంచేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరిబాబు, ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ ఇస్నేపల్లి అశోక్, జి.శ్రీనివాస్, వెంకట్, దేవా, శేషు, వంశీకృష్ణ పాల్గొన్నారు.


పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న యువకులు

ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులను ఎంపిక చేయాలి

తల్లాడ: ఎస్సీల్లో ఉండే అన్నికులాలకు చెందిన నిరుద్యోగులకు ఉద్దేశించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలని ఎంఎస్‌ఎఫ్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఇన్‌చార్జ్ ఇస్నేపల్లి అశోక్‌మాదిగ డిమాండ్ చేశారు. శనివారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన లాటరీ విధానాన్ని తొలగించి ఇంటర్వ్యూ ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరపాలని, ఎవరి ప్రలోభాలకూ తలొగ్గకుండా ఎస్సీ జాబితాలోని 60కులాలకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కొంతమంది ఎస్సీకులాలకు చెందిన వారిని బినామీగా పెట్టుకొని ఎస్సీలు కానివారు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. ఇటువంటి వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని... లేకుంటే నిరసన కార్యక్రమాలు చేపడతామని ఈసందర్భంగా హెచ్చరించారు.

వీఎం బంజర్‌కు బైపాస్ రోడ్డు ఏర్పాటుచేయాలి

పెనుబల్లి: జాతీయ రహదారి విస్తరణతో వీఎం బంజర్‌లో రహదారి పక్కనున్న పేదల ఇళ్లు, చిరువ్యాపారుల దుకాణాలు కోల్పోతున్నందున వీఎం బంజర్‌లో బైపాస్ రోడ్డు నిర్మించాలని పలువురు వ్యాపారులు, గృహయజమానులు శనివారం ఖమ్మంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఎంపీ శ్రీనివాసరెడ్డి వందశాతం న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు చెక్కిలాల మోహన్‌రావు, వంగా గిరిజాపతిరావు, బాధితులు మిట్టపల్లి జనార్దన్, వనమాన తృప్రసాద్, వంగా చింపయ్య, వేముల నరసింహారావు, గోగినేని రమేష్, చనుమోలు సాంబశివరావు, బజ్జూరి నాగేశ్వరరావు, ముక్కర భూపాల్‌రెడ్డి, నాళ్ల నాగేశ్వరరావు ఉన్నారు.


ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వీవోలకు గ్రేడింగ్


వీవోల పనితీరుపై గ్రేడింగ్ దృశ్యం

కల్లూరు: కల్లూరు ఐకేపీ కార్యాలయంలో గ్రామసమాఖ్యల పనితీరుపై ప్రతిభ ఆధారంగా శనివారం గ్రేడింగ్ నిర్వహించారు. ఖమ్మం శ్రీనిధి ఏజీఎం దుర్గాప్రసాద్, మేనేజర్ సైదరెడ్డి, ఏపీఎం కల్పన, సీసీలు ఆధ్వర్యంలో గ్రామసమాఖ్యల పరిధిలో పనితీరు, పుస్తక నిర్వహణ, ఆడిట్, లాభనష్టాలు, శ్రీనిధి టీఓపీ రికవరీ, డిపాజిట్లు అంశాలపై గ్రేడింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీసీలు వెంకట్రావమ్మ, ఎస్తేర్, శ్యామల, సుందర్‌రావు, వెంకటేశ్వర్లురావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.జ్యోతి, గ్రామ దీపికలు నాగమణి పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి ఎమ్మెల్యే సండ్ర సన్మానం

సత్తుపల్లి రూరల్: ఇటీవల ఉద్యోగవిరమణ చేసిన ఆంగ్ల ఉపాధ్యాయుడు అయ్యదేవర శేషగిరిరావు, మాలతి దంపతులను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని శేషగిరిరావు నివాసంలో శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డా శంకర్‌రావు, కూసంపూడి మహేష్, గొర్ల సంజీవరెడ్డి, చాంద్‌పాషా, అద్దంకి అనిల్‌కుమార్, దూదిపాళ్ల రాంబాబు, కేతినేని హరీష్, ఉపాధ్యాయులు మధుసూదనరాజు, రత్నాకర్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	జయ జానకీ నాయక
• శ్రీబాలాజీ	ఫిదా
• సాయి బాలాజీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	కాటమరాయుడు

స్వయంసహాయక గ్రూపులకు రూ.6.50లక్షల రుణాల పంపిణీ

తల్లాడ: తల్లాడ మండలంలోని 14స్వయంసహాయక గ్రూపులకు ఎస్‌బీఐ ద్వారా రూ.60.50లక్షలు రుణవితరణగా అందజేశారు. శనివారం స్థానిక ఎస్‌బీఐలో జరిగిన కార్యక్రమంలో స్వయంసహాయక గ్రూపులకు ఎస్‌బీఐ మేనేజర్ ఏఎస్‌హెచ్.ఉషాకిరణ్, ఏపీఎం శ్రీనివాస్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉషాకిరణ్ మాట్లాడుతూ వస్తోత్పత్తి సంఘంలో అడుగుపెట్టె స్వయంసహాయక గ్రూపులకు రూ.ఐదులక్షలకుపైగా రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. తిరిగి రుణాన్ని సక్రమంగా వాయిదాల ప్రకారం చెల్లించే గ్రూపులకు తదుపరి లింకేజీ రుణాలను వెంటనే అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఉద్యోగులు జగన్, కిరణ్, సురేష్, ఐకేపీ సీసీలు విజయనిర్మల, భద్రమ్మ, నర్సింహారావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు తల్లాడ మండలంలో నలుగురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం టీఆర్ఎస్ మండల నాయకులు అందజేశారు. టీఆర్ఎస్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ మంజూరైన తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర నర్సయ్యకు రూ.16500, షేక్.అక్బర్‌పాషాకు రూ.ఎనిమిదివేలు, కేశ్వాపురం గ్రామానికి చెందిన కృష్ణమూర్తికి రూ.24వేలు, నారాయణపురం గ్రామానికి చెందిన ఎండీ .బాబాకు రూ.12వేలు చెక్కులను టీఆర్ఎస్ మండలనాయకుడు వేమిరెడ్డి కృష్ణారెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి రమేష్, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, జీవీఆర్, వెర్రి నర్సింహారావు, వార్డుసభ్యుడు గరిడేపల్లి సత్యం, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ శీలం కోటిరెడ్డి, కేటీఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు పొట్టేటి బ్రహ్మారెడ్డి, రెడ్డెం వీరనర్సింహారెడ్డి, పెరిక నాగేశ్వరరావు(చిన్నబ్బాయి), రెడ్డెం వెంకటరెడ్డి పాల్గొన్నారు.



స్వయంసహాయక గ్రూపులకు రూ.60.50లక్షలు చెక్కును అందజేస్తున్న మేనేజర్
సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

రైతు కుటుంబానికి ప్రమాదబీమా అందజేత



ప్రమాదబీమా చెక్కు అందజేస్తున్న హెరిటేజ్ ప్రతినిధులు

వైరా: హెరిటేజ్ రైతుసంక్షేమ నిధి నుంచి రోడ్డుప్రమాదంలో గాయపడిన రైతు ఎక్కిరాల వెంకటేశ్వర్లుకు శనివారం బీమా కింద రూ.36147 సొమ్మును హెరిటేజ్ ప్రతినిధులు అందజేశారు. వైద్య చికిత్సకోసం హెరిటేజ్ రైతుసంక్షేమ నిధి నుంచి మంజూరైన ఈ నగదును ఆసంస్థ జనరల్ మేనేజర్ కేబీ. నర్సింగరావు, ట్రస్టు హెడ్ ఎ.శ్రీనివాస్ అందజేశారు. హెరిటేజ్ సంక్షేమనిధిలో సభ్యత్వం తీసుకున్న ప్రతి రైతుకు ప్రమాదబీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వైరా మేనేజర్ వై.శ్రీనివాసరావు, ఏఏం ఎం.రామకృష్ణ, క్రాంతికుమార్, మధ్యప్రదేశ్, గుజరాత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా టీకా పంపిణీ

కారేపల్లి: మండలంలో ఈనెల 17 నుంచి ప్రారంభమైన మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమం మండలంలో కొనసాగుతోంది. 19 పంచాయతీల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు వైద్యసిబ్బంది మీజిల్స్(తట్టు), రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్నారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొంటున్నట్లు మండల వైద్యాధికారి హనుమంత రావు తెలిపారు.



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

ఏన్కూరు: మండలపరిధిలోని గార్లొడ్డు గ్రామానికి చెందిన జర్పుల శ్రీనుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.23వేల చెక్కు మంజూరైంది. శ్రీను కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఎంపీ సిఫారసు ద్వారా మంజూరైన చెక్కును శనివారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు(ఎంపీ వర్గం) స్వర్ణ ప్రహ్లాదరావు బాధితుడు శ్రీనుకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ ముక్తి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నలమల శివకుమార్, బాణోతు రామారావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులను అరికట్టాలి: ఎంపీడీవో

వైరా: మండలంలోని అన్ని గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అరికట్టాలని కోరుతూ పీవైఎల్ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో బి.మల్లీశ్వరికి ఓ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా పీవైఎల్ రాష్ట్ర నాయకుడు షేక్.లాల్‌మియా మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిగా పారిశుధ్యం లోపించిందని ఆరోపించారు. గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యశాఖ అప్రమత్తమై అవగాహన కల్పించాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. పీవైఎల్ డివిజన్ కార్యదర్శి గద్దల సహదేవ, కృష్ణ, కోటి, అజీమ్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లంతా ఐక్యంగా ఉండాలి



వీఎం బంజర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

పెనుబల్లి: ఫొటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని ఆయూనియన్ జిల్లా నాయకుడు కనకాచారి, రవికుమార్ అన్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా పెనుబల్లి మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వీఎం, బంజర్‌లో ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు వేముల వెంకటేశ్వరరావు, కార్యదర్శి హరీష్, జిల్లెల్ల ప్రసాద్, గోదా శ్రీనివాసరావు, చలపతిరావు, భాస్కర్, సతీష్, మధు, చందు., రంజాన్‌వలీ, రంగాచార్యులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా శిలాఫలకం

● ఎప్పుడు కూలుతుందోనని ప్రజల ఆందోళన

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంలోని స్థానిక మసీద్ రోడ్డులోని శిలాఫలకం విరిగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉంది. నగరపంచాయతీ పరిధిలోని 1, 2, 3, 4, 18వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి గత ఏడాది శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన సమయంలో శిలాఫలకం నెలకొల్పారు. పునాది విరిగి పోయి కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో సాయంత్రం వేళ వృద్ధులు, చిన్నారులు, స్థానికులు అక్కడ కూర్చోడానికి భయపడుతున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే చిన్నారులు శిలాఫలకం వద్ద నిల బ డుతుంటారు. శిలాఫలకం ఎప్పుడు ఎవరిపై కూలుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. నగరపంచాయితీ అధికారులు దృష్టికి ఈ విష యం తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా శిలాఫలకాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.



విరిగిపోయి ప్రమాదకరంగా మారిన శిలాఫలకం పునాది కదిలిపోయిన దృశ్యం

మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి



భవనం గురించి న్యాయమూర్తికి వివరిస్తున్న మధిర కోర్టు మెజిస్ట్రేట్

మధిర టౌన్: జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని ఖమ్మంజిల్లా న్యాయసేవ విభాగం జిల్లా కార్యదర్శి, జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన మధిర మున్సిఫ్‌కోర్టు భవనాన్ని సందర్శించి పరిశీలించారు. వర్షాకాలం వస్తే కోర్టు గదుల్లోకి చమ్మదిగుతుందని, వర్షపునీరు పడుతోందని మధిర మెజిస్ట్రేట్ రాజేష్, న్యాయవాదులు జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. నూతన కోర్టు భవన నిర్మాణంకోసం తాను హైకోర్టుకు సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మధిర కోర్టు పరిధిలోని పోలీసు అధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9న జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేందుకు కృషిచేయాలని కోరారు. పోలీసులు, న్యాయవాదులు కక్షిదారులకు జాతీయ లోక్‌అదాలత్ వల్ల కలిగే లాభాలను వివరించి రాజీపడేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీకాంత్, బార్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం, చావలి రామరాజు, ఈవీ.ప్రభాకర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

పెనుబల్లి: మండలపరిధిలోని టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ చావా కృష్ణభాను మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తెచ్చేవిధంగా చదవాలన్నారు. పాఠశాలలో చదువుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలికారు. ఈసందర్భంగా రెండవ సంవత్సరంలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, నరసింహారావు, కిషోర్, నరేంద్ర, కోటేశ్వరరావు, సౌజన్య, దుర్గాభవాని, సత్యవాణి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే వ్యాధులకు అడ్డుకట్ట

ఖమ్మం ఎడ్యుకేషన్: దోమల్ని నిర్మూలించడం ద్వారానే వివిధరకాల వ్యాధులను అరికట్టడం సాధ్యమవుతుందని జిల్లాపరిషత్‌చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినం సందర్భం గా స్థానిక నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల్ని తెలిపారు. నీరునిల్వ లేకుండా చూడాలన్నారు. బోదకాలు, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

కస్తూర్బా పాఠశాల చైర్మన్‌గా సునీత

బోనకల్: బోనకల్ కస్తూర్బా పాఠశాలలో శనివారం ఎస్ఎంసీ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. పాఠశాల చైర్మన్‌గా చొప్పకట్ల పాలెం గ్రామానికి చెందిన దారెల్లి సునీత, వైస్‌చైర్మన్‌గా చెల్లి రేణుక ఎన్నికయ్యారు. ఓటింగ్‌లో 74మంది పాల్గొన్నారు. 6, 7 ,8 తరగతులలోని విద్యార్థుల తల్లిదండ్రులను ఎస్ఎంసీ సభ్యులుగా ఎన్నికచేశారు. సీపీఎం ప్యానల్ విజయం సాధించడంతోపాటు చైర్మన్ తమ పార్టీకి చెందిన వారు కావడంతో పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆపార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీపీఎం నాయకులు చింతలచెర్వు కోటేశ్వరావు,ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరావు,జడ్పీటీసీ బాణోతు కొండ,మర్రి తిరుపతిరావు,కొమ్ము శ్రీను,గుగులోతు పంతు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ధర్నా

బోనకల్: ఎస్ఎంసీ ఎన్నికలు ఏకపక్షంగా నిర్వహించారని ఆరోపిస్తూ శనివారం కస్తూర్బా పాఠశాల ఎదుట కాంగ్రెస్ నాయకులు ధర్నాచేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ రెండు రాజకీయపార్టీలకు ఎన్నికలకు వారం ముందుగానే ఓటర్ లిస్టులు ఇచ్చారని తెలిపారు. తమ పార్టీకి మాత్రం కనీస సమాచారం కూడా ప్రత్యేకాధికారి ఇవ్వలేదన్నారు. గతంలో నిర్వహించిన ఎస్ఎంసీ ఎన్నిక కూడా వివాదాస్పదమైందని తెలిపారు. నేడు జరిగిన ఎన్నిక పారదర్శకంగా జరగలేదని.., దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉమ్మినేని రమేష్, కందుల పాపారావు, పల్లిపాటి తిరుపతిరావు, తమ్మారపు వెంకటేశ్వర్లు, రామకృష్ణ పాల్గొన్నారు.

సీపీఎం ప్యానల్ గెలుపుతో విజయోత్సవం



సీపీఎం కార్యాలయంలో విజయోత్సవం జరుపుకుంటున్నదృశ్యం



కస్తూర్బా పాఠశాల ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లారీ ఢీ: యువకుడి దుర్మరణం




ఘటన స్థలంలో శ్రీహరి మృతదేహం, పొదల్లోకి దూసుకెళ్లిన లారీ

అశ్వారావుపేటరూరల్: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో జరిగింది. దమ్మపేట మండలంలోని లచ్చాపురం గ్రామానికి చెందిన నాగిరెడ్డి శ్రీహరి(33) ద్విచక్రవాహనంపై జంగారెడ్డిగూడెం వెళ్లాడు. వేరుశనగ విత్తనాలు వలిచే యంత్రాన్ని మాట్లాడుకుని తిరిగి ఇంటికి బయలుదేరాడు.అశ్వారావుపేట-జంగారెడ్డిగూడెం రహదారి గోతులమయంగా మారటంతో, పాపిడిగూడెం మీదుగా అశ్వారావుపేట వైపుకు వస్తున్నాడు. ఇదే తరుణంలో పామాయిల్ గింజలతో అశ్వారావుపేట నుంచి జంగారెడ్డిగూడెం వైపుకు వెళుతున్న లారీ మూలమలుపు వద్ద వేగంగా వచ్చి శ్రీహరి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐ సురేశ్, ఏఎస్ఐ శంకరరావు సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు. లారీ డ్రైవర్ ఖాసీంపై కేసు నమోదు చేశారు.

వరకట్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- దర్యాప్తు సునిశితంగా చేపట్టాలి
- బాధితులకు సత్వర న్యాయం అందించాలి
- ఖమ్మం సీపీ తఫ్సీర్ ఇక్బాల్



మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్

ఖమ్మంక్రైం: వరకట్నకేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ పేర్కొన్నారు. బాధితులకు సమగ్ర న్యాయం దక్కాలంటే కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ఎటువంటి లోపాలు లేకుండా దృష్టి పెట్టాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోలీస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లోని జరిగిన ఈ కార్యక్రమంలో తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. సెక్షన్498(ఏ) ఐపీసీ అండ్ డీవీ యాక్ట్ ఇమోరల్ ట్రాఫిక్ (ప్రివేన్షన్) యాక్టులు సెక్షన్లపై అవగాహన, తాజాతీర్పుల విచారణలో జాగ్రత్తలపై ఈ సమావేశం నిర్వహించారు. వరకట్న వేధింపులతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేసుల నమోదులో చార్జిషీటు విషయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు. అవగాహన తరగతులను సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఏపీపీ శ్రీవాణి మాట్లాడుతూ.. వరకట్న కేసు నమోదు సెక్షన్లు, తదితర విచారణ మూలాలు తెలుసుకుంటే బాధితులకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీఐలు తిరుపతిరెడ్డి, వెంకన్న బాబు, ఆంజనేయులు, ఏపీపీలు సంతోష్, పుష్పలత, నర్సయ్య, నాగలక్ష్మి, అశోక్ కుమార్, ప్రేమలత, శ్రీనివాసరావు, జగన్ మోహన్‌రావు సుధాకర్‌రావు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఠాణాల్లో సెటిల్మెంట్లు

- కోర్టు మెట్లెక్కుతున్న బాధితులు
- ఖమ్మం జిల్లాలో ఇద్దరు హెచ్ఎస్‌వోలపై చర్యలకు హైకోర్టు ఆదేశం

ఖమ్మం క్రైం: కొన్ని ఠాణాలు సెటిల్మెట్లకు అడ్డాలుగా మారుతున్నాయి. రాజకీయ నేతలకు, బడాబాబులకు కొందరు పోలీసులు వత్తాసు పలుకుతుండటంతో బలహీనులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. రియల్ఎస్టేట్ వ్యవహారాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక సంబంధ కేసుల్లో వారు పారదర్శకంగా వ్యవహరించటం లేదన్న ఆరోపణలున్నాయి. రియల్టర్లు, బిల్డర్లు, తదితర బడా బాబులకు అనుకూలంగా కేసులను మార్చేందుకు అంతంత మాత్రపు సెక్షన్లు, విధించటం చేస్తున్నారు. చాలా సందర్భాల్లో ఫిర్యాదుదారులతో రాజీ కుదుర్చిన సంఘటనలు గతంలోచాలా ఉన్నాయి.. ఖమ్మం నగరానికి చెందిన ఇద్దరు ఎస్ హెచ్‌వోలపై(స్టేషన్ హౌస్ఆఫీసర్) చర్య తీసుకోవాలని సూచిస్తూ హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇది రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. పోలీసులు తనకు న్యాయం చేయటం లేదని, ఫిర్యాదును సమగ్రంగా నమోదు చేయకుండా ఎదుటి పక్షానికి సహకరిస్తున్నారని ఓ మహిళ కోర్టులో పిల్ దాఖలు చేశారు. స్పందించిన న్యాయ స్థానం సమగ్ర విచారణ జరపాల్సిందిగా పోలీస్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ విషయమ్మై స్పందించిన ఎస్ఎహెచ్‌వోలు మహిళ ఫిర్యాదులో తాము పారదర్శకం గానే వ్యవహరించామని, తగిన విధంగా కేసులు నమోదు చేశామని వివరణ ఇచ్చారు.. ఈ ఘటనలో నిజా నిజాల మాట ఎలా ఉన్నా.. జిల్లాలో కొన్నిఠాణాల్లో కొందరు పోలీస్ అధికారులు పంచాయతీలు ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి ఘటన జరిగిన సమయంల ఫిర్యాదులను స్వీకరించి వాటిపై సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉండగా ఆయా సందర్భాల్లో వ్యక్తులను బట్టి పోలీస్ అధికారుల స్పందన ఉంటోం దన్న ఆరోపణలున్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయక పోవటం, చాలా సందర్భాల్లో ఇరుపక్షాలకు రాజీ చేయటం చేస్తున్నారు. ప్రైవేటు పంచా యతీలకు రాజకీయ పార్టీల కార్యాల యాలు వేదికగా మారుతుండగా ఇందుకు సంబందించిన సెటిల్మెంట్లను ఆయా పోలీస్ స్టేషన్లలో నిర్వహిస్తున్నారన్న ఆరోపణ లు న్నాయి. చాలా ఘటనలు ఫిర్యాదు చేసినా కేసులుగా నమోదు కావటం లేదు. స్థానిక పోలీసులతో తమకు గల సంబంధాలతో ఫిర్యాదులను కేసులుగా మారకుండా చూస్తున్నారు. లేదా నామ మాత్రపు సెక్షన్లతో సరిపుచ్చేలా చక్రం తిప్పుతున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశాలు బుట్టదాఖలు

ఫిర్యాదులపై తక్షణం స్పందించాలని క్షేత్రస్థాయి దర్యాప్తు జరిపి కేసులు నమోదు చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ప్రజా దివస్‌లో పోలీస్ అధికారులకు పదేపదే ఆదేశిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని ఠాణాల్లో కొందరు పోలీసులు పారదర్శకంగా వ్యవహరించటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.. ప్రజాప్రతినిధులు, తదితర పైరవీలకు తలొగ్గి వ్యవహరిస్తున్నారనేది కాదనలేని నిజం. ఫలితంగా బాధితులు న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య



నవీన్ (ఫైల్)

ములకలపల్లి: ద్విచక్ర వాహన వాయిదా కట్టలేదనే మనస్థాపంతో ఓయువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ములకలపల్లి మండల పరిధి లోని జగన్నాథపురం పంచాయతీ చింతపేట గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన సున్నం రాజులు, చలమమ్మకు నలుగురు సంతానం. అందులో నవీన్(20) చివరివాడు. వ్యవసాయ కూలీగా పనులు చేస్తున్నాడు. ఇటీవల ద్విచక్ర వాహనాన్ని ఫైనాన్స్‌లో తీసుకున్నాడు. కిస్తీలు చెల్లించక పోవడంతో ఫైనాన్స్ వారు నిలదీశారు. మనస్తాపానికి గురైన నవీన్ శుక్రవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం పాల్వంచ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై రవీందర్ కేసు నమోదు చేశారు.

నాణ్యతలేని స్వీట్లు, కారా స్వాధీనం

ఖమ్మం క్రైం: ఖానాపురం హవేలీలోని ఒకబేకరిలో టాస్క్‌ఫోర్స్ సీఐ ఆంజ నేయులు శనివారం తనిఖీలు నిర్వహించారు. తయారు చేస్తున్న నాణ్యతలేని బూందీ, లడ్డూ, తదితర కారాను స్వాధీనం చేసుకున్నారు. బేకరీని సీజ్ చేశారు.ఎటువంటి అనుమతులు లేకపోవటం, ఆహార పదార్థాల్లో నాణ్యత లేకపోవటాన్ని గమనించారు.



స్వాధీనం చేసుకున్న ఆహారపదార్థాలు

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి ఆసుపత్రిపాలు

జూలూరుపాడు: మిజిల్స్ రుబిల్లా వ్యాక్సిన్ వికటించి కస్తూర్బా బాలిక పాఠశాల విద్యార్థిని ఆసుపత్రి పాలైంది. ఈ సంఘటన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో జరిగింది. జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శనివారం పాఠశాలలోని విద్యార్థులకు వ్యాక్సిన్‌ను అందించేందుకు వచ్చారు. 9వతరగతికి చెందిన బాణోత్ భవానికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వైద్యసిబ్బంది వేశారు. వెంటనే బాలికకు కళ్లు తిరగడం, చలితో వణికిపోతు అస్వస్థతకు గురైంది. గమనించిన వైద్యసిబ్బంది ఆమెను ఆర్‌బీఎస్‌కే వాహనంలో పీహెచ్‌సీకి తరలించారు. చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి మెరుగు పడటంతో పాఠశాలకు పంపించినట్లు వైద్యులు శ్రీధర్ తెలిపారు.



చికిత్స పొందుతున్న భవాని

ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జూలూరుపాడు:మండలంలోని కాకర్లలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఎస్ఐ ఇల్లా రాజేష్ స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఆటోలో ఎనిమిది క్వింటాళ్ల రేషన్ బియ్యంతో చంద్రుగొండ మండలం గానుగపాడు వైపు వెళ్తున్నాడు. కాకర్లలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎస్ఐ ఆటోను తనిఖీచేశారు. 18బస్తాల్లో ఉన్న బియ్యాన్ని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. ఆటోను సీజ్ చేశారు. కేసు నమోదు చేశారు.

ఇసుక అక్రమ రవాణాతో ప్రమాదాలు

- ప్రశ్నించిన వారిపై దాడులు
- పట్టించుకోని అధికారులు

అశ్వాపురం: మండలంలో ఇసుక అక్రమ రవాణా ప్రమాదాలు, వివాదాలకు దారి తీస్తోంది. రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంతో ఒక్కసారి ఘర్షణలకు వేదిక అవుతోంది. దీనికి రెండు రోజుల క్రితం మండల పరిధిలోని మొండికుంటలో జరిగిన రోడ్డు ప్రమాదం, తుమ్మల చెరువు ఆయకట్టు కమిటీ చైర్మన్ తుక్కని రాంరెడ్డిపై పోలీసులు చేయి చేసుకోవడం ఇందుకు నిదర్శనం. మండలంలో గొల్లగూడెం, అశ్వాపురం, మొండికుంట గ్రామాలకు చెందిన కొందరు ట్రాక్టరు యజమానులు గతంలో నిల్వ చేసిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. సోమవారం రాత్రి మొండికుంట ప్రధాన సెంటర్లో ఇసుక లోడుతో వెళ్తున్న, గొల్లగూడేనికి చెందిన ట్రాక్టర్‌ను టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టరు తునాతునకలైంది. సంఘటనా సమయంలో ఎవ్వరు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా తుమ్మల చెరువు ఆయకట్టు కమిటీ చైర్మన్ తుక్కాని రాంరెడ్డి సంఘటనా స్థలంలో ఉన్న పోలీసులను అసలు ఇసుక ఎక్కడి నుంచి వస్తుందో, ఎవరు తరలిస్తున్నారో తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులకు ఆయనకు తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసులు ఆయనపై చేయి చేసుకున్నారు. దీనిపై అర్ధరాత్రి వరకు పోలీసు స్టేషన్‌లో హైడ్రామా నడిచినట్లు సమాచారం. సమస్య జఠిలంగా మారడంతో ఒక ముఖ్య ప్రజాప్రతినిధి జోక్యం చేసుకొని సర్ధిచెప్పడంతో ఇరువర్గాలు రాజీకి వచ్చినట్లు తెలిసింది. అయితే ఇటువంటి సంఘటనలు గతంలో జరిగినా పోలీసులు పట్టించుకోకపోవడంతో ఇసుక అక్రమ రనవాణా జరుగుతోందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.




ట్రాక్టర్, లారీ ఢీకొన్న దృశ్యం, గాయపడిన రాంరెడ్డి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	14
వందగదుల సదనం	62	38
శ్రీరామ సదనం	18	08
టీటీడీ సదనం	26	19
సౌమిత్రి సదనం	30	15

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.



ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	24	28
కొత్తగూడెం	24	28

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా రామారావు



ఏన్కూరు: ఏన్కూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పొట్టా రామారావు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. రామారావు 2011లో మధిర డివిజన్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా, 2012లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా, 2014లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు పొందారు. సైన్స్ ప్రయోగాల్లో దిట్ట అయిన రామారావు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో కూడా సైన్స్ ప్రయోగాలు నిర్వహించి అనేకమంది ప్రముఖుల నుంచి అవార్డులు పొందారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పలువురు అధికారులు, మంత్రుల నుంచి రామారావు అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలు కూడా అందుకున్నారు. విద్యార్థులను సైన్స్ ప్రయోగాల్లో తీర్చిదిద్దారు. ఈయన చేసిన ప్రయోగాలు సైతం ఢిల్లీలో కూడా ప్రదర్శించారు. జపాన్‌లో సైతం సైన్స్‌ప్రయోగాలను ప్రదర్శించి ప్రశంసలుపొందారు. జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రామారావును ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. సెప్టెంబర్ ఐదున రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు తీసుకోనున్నారు.

సింగరేణి వార్షిక టర్నోవర్ రూ.17,853 కోట్లు

నికర లాభాలు రూ. 395.38కోట్లు ● మూడు కొత్తగనులకు ఆర్థిక అనుమతులు ● వార్షిక లెక్కలకు బోర్డు ఆమోదం

ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం: సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.17,853 కోట్ల మొత్తం టర్నోవర్‌తో రూ.395.38కోట్ల నికరలాభాలను ఆర్జించింది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం జరిగిన 541వ బోర్డు సమావేశంలో సింగరేణి సీఎండీ శ్రీధర్ వెల్లడించారు. సింగరేణి సంస్థ గడిచిన ఆర్థిక సంవత్సరం (2016-17)లో మొత్తం టర్నోవర్ రూ. 17,853 కోట్లు కాగా నికర టర్నోవర్ రూ.13,981కోట్లుగా నమోదైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ ట్యాక్సుల కింద కంపెనీ రూ.6,056కోట్లను చెల్లించింది. దీనిలో కేంద్ర ప్రభుత్వానికి రూ. 2,888కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.3,168కోట్లను చెల్లించింది. టాక్సుల చెల్లింపు అనంతరం నికర లాభాలు రూ.395.38కోట్లుగా కంపెనీ ప్రకటించింది. అలాగే సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కింద రూ. 30కోట్లు వెచ్చించిన అంశంపై బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు సమావేశంలో పలు కొత్త గనుల కోసం సంబంధించి ఆర్థిక అంచనాలకు ఆమోదం తెలిపారు. ఇందిరాంఖని ఓసీ గని (శ్రీరాంపూర్), కేటీకేఓసీ -2 (భూపాలపల్లి), శాంతిఖని లాంగ్‌వాల్ (మందమర్రి)లకు సవరించబడిన బడ్జెట్‌కు బోర్డు ఆమోదం తెలిపింది. బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశానికి సింగరేణి సీఅండ్ఎండి ఎన్. శ్రీధర్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రభుత్వ ఇంధనశాఖ కార్యదర్శి అజయ్‌మిశ్రా, కేంద్ర బొగ్గుశాఖ డైరెక్టర్ జేఎన్. బింద్రా, సింగరేణి డైరెక్టర్లు బి. భాస్కర్‌రావు డైరెక్టర్ (పీఅండ్‌పీ), ఎస్. చంద్రశేఖర్ డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎస్. శంకర్ డైరెక్టర్ (ఇఅండ్ఎం), కంపెనీ కార్యదర్శి జి. శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

దుష్ప్రచారం మానండి..!

సమైక్యాంధ్రలో సన్నబియ్యం ఎప్పుడైనా ఇచ్చారా!
బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాదరావు

భద్రాచలం: 'ఉమ్మడిరాష్ట్రంలో సన్నబియ్యం ఎప్పుడైనా ఇచ్చారా?.... డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో విజన్ ఇప్పటికే ప్రారంభమైంది... భక్తరామదాసు ప్రాజెక్టు 11నెలల్లో పూర్తి చేసుకున్నాం.. ఏంపీకారు అన్నదానికి ఇవే సమాధానాలు' అని బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ జి. దేవీ ప్రసాదరావు అన్నారు. భద్రాచలంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను కించపరచడం భావ్యం కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు సరైన రీతిలో సేవలందించనప్పుడు రాజ్యాంగ బద్ధంగా అడగడంలో తప్పు లేదన్నారు. మూడేళ్లుగా తెలంగాణలో ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుండగా అసలు ఏమీ అభివృద్ధి జరగలేదంటూ దుష్ప్రచారం చేయడం కోదండరాంకు తగదని ఈ ప్రచారాన్ని ఆయన మానాలని హితవు పలికారు. జరుగుతున్న అభివృద్ధిని కనులార చూడాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విషయాల్లో సవతితల్లి ప్రేమ చూపుతోందని ఆయన ఆరోపించారు. మూడేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం స్వపరిపాలనతో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఈ క్రమంలో తమ ప్రభుత్వానికి మరింత బలాన్ని చేకూర్చాలని రామయ్యను వేడుకునట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పోలవరం ముంపు మండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఏపీలో కలిపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోలవరం ముంపు మండలాల వాసులు వీరోచిత పోరాటాన్ని చేసారని ఆయన గుర్తు చేశారు. భద్రాద్రి రామయ్యను కాపాడుకోవాలనే బాధ్యతతో తెలంగాణ ఉద్యమంలో తెలంగాణవాదులు పోరాడారన్నారు. భద్రాద్రిని అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు కారం రవీందర్‌రెడ్డి, ఎం.రాజేందర్ ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామయ్య, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు చల్లగుళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి డెక్కా నర్సింహారావు, కోశాధికారి బాలకృష్ణ, ఎక్కిరాల శ్రీనివాసరావు, నాగభూషణం, ఆంజనేయులు, లింగమూర్తి, విజయ్, జ్యోతి, అరుణ, అపర్ణ పాల్గొన్నారు.

రామయ్యను దర్శించిన బేవరీజెస్ చైర్మన్

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని రాష్ట్ర బేవరీజెస్ కార్పోరేషన్ చైర్మన్ జి.దేవీ ప్రసాదరావు దర్శించుకున్నారు. శనివారం ఆలయాన్ని సందర్శించిన ఆయనకు దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అదేవిధంగా రామలయాన్ని ఆదాయపన్ను శాఖ అప్పిలేట్ ట్రిబ్యూనల్ అథారిటీ సభ్యులు ఇంటూరి రామారావు సైతం కుటుంబ సమేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు.



మాట్లాడుతున్న బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

సూక్తి

మనిషి ఔన్నత్యానికి కొలబద్ద మేధస్సు కాదు హృదయం
- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..
మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.
మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?
మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!
మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.
మిస్టర్ మేధావి లింగం : !!!!!!!

చెప్పగలరా?

ఊరిలో ఉన్నా కానీ గురిలో లేను
మేడలో ఉన్నా కానీ మేనులో లేను
రాతలో ఉన్నా కానీ రాయిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు


చెప్పగలరా? : ఉడత
జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి
జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి
1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....



దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



'టాలెంట్ వార్' అభినందనీయం

● రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల సభలో పలువురు వక్తలు




వేదికపై వక్తలు, నృత్యం చేస్తున్న చిన్నారులు

మధిర: 'టాలెంట్ వార్' పేరుతో డ్యాన్స్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. మధిర ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రిక్రియేషన్‌క్లబ్ కల్యాణ మండపంలో శనివారం రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఎంపీపీ వెంకట్రావమ్మ ప్రారంభించారు. ముగింపు సభలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామనాథం, టౌన్ ఎస్‌ఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు రాక ఫొటోగ్రఫీని వృత్తిగా ఎంచుకున్న యువకులు తమలోని కళకు జీవం పోస్తున్నారని అన్నారు. మొట్టమొదటిసారిగా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయిలో నృత్య పోటీలు నిర్వహించటాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన నృత్యకళాకారులు వివిధ నృత్యాలను పోటాపోటీగా ప్రదర్శించారు. మొత్తం 20 టీంలు పాల్గొన్నాయి. మధిర, ఖమ్మం, ఆసిఫాబాద్, ఇల్లెందు, వరంగల్, పాల్వంచ తదితర ప్రాంతాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రూపు డ్యాన్స్, సోలోడ్యాన్స్ పోటీలను సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో న్యాయనిర్ణేతలుగా ఖమ్మానికి చెందిన శ్యామ్‌మాస్టర్, వెంకట్, మధిరకు చెందిన బ్రహ్మం వ్యవహరించారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవ సభలో వాసిరెడ్డి రామనాథం, టౌన్ ఎస్‌ఐ తిరుపతిరెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు లింగాల కమలరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల నర్సింహారావు, కోశాధికారి జ్వాల రమణ, డాక్టర్ రాంబాబు, అజీజ్, శ్రీనిధి విద్యాసంస్థల కరస్పాండెంట్ బి.అంజన్‌బాబు, సృజన చైతన్య కరస్పాండెంట్ శ్రీకాంత్ ప్రసంగించారు. గౌరవాధ్యక్షుడు కటుకూరి శ్యామారావు, అధ్యక్షుడు గోకర్ల చంద్రం, కార్యదర్శి శివనాగరాజు, కోశాధికారి శ్రీధర్, జిల్లా నాయకులు చిలివేరు సాంబశివరావు, లిక్కి రవి, బిక్కి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎంతో కలెక్టర్ల సమావేశం

ఖమ్మం కలెక్టరేట్: జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్ హైదరాబాద్‌లో నేడు ప్రగతి భవనంలో సీఎంతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. శుక్ర, శనివారం వారాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌తో జరిగిన సమావేశంలో జిల్లాలో సమగ్ర భూసర్వే, భూరికార్డుల సవరణ తదితర అంశాలపై చర్చించారు. దీనితోపాటు జిల్లాలో సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణానికి అనువైన స్థలంపై కూడా ఇప్పటికే కసరత్తు చేశారు.

ప్రస్తుత ఎన్నెస్పీ స్థలంలో భవన నిర్మాణానికి అనుకూలంగా లేకపోవడంతో వెలుగుమట్ల సమీపంలోని స్థలాన్ని, రఘునాధపాలెం సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. వీటిపై నివేదికలను సీఎస్‌కు అందచేసినట్లు తెలిసింది. నేడు సీఎంతో జరిగే సమీక్షలోనూ దీనిపై చర్చ జరగనున్నట్లు తెలిసింది.

డెంగ్యూ డేంజర్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

వర్షాకాలం వచ్చిందంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల భయం ప్రజలను వెంటాడేది. జిల్లా విభజన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మలేరియా, ఖమ్మం జిల్లాలో డెంగ్యూ రెండు అటు, ఇటుగా విడిపోయాయి. ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో డెంగ్యూలో ఖమ్మం, మలేరియాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు అగ్రగామిగా ఉన్నాయి. జిల్లాలో గతఐదేళ్లుగా డెంగ్యూ ఫీవర్ ప్రజలను భయపెడుతోంది. అత్యధిక కేసులు ఇక్కడే నమోదవుతున్నాయి. 2014లో 549మందికి పరీక్షలు చేయగా 93మందికి డెంగ్యూ నిర్ధారణ అయ్యింది. 2015లో 1508పరీక్షలు చేయగా 220మందికి, 2016లో 3,406మందికి పరీక్షలు చేయగా 1,215మందికి డెంగ్యూ సోకినట్టు నిర్ధారణ అయ్యింది. ఈ ఏడాది ఇప్పటివరకు 184మందికి డెంగ్యూ సోకినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇవి కేవలం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వాసుపత్రులకు వచ్చిన గణాంకాలు మాత్రమే. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రతిరోజు పెద్ద సంఖ్యలో డెంగ్యూ బాధితులు బారులు తీరుతున్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో డెంగ్యూ జ్వరం సోకిన వారు చికిత్స పొందుతూనే ఉన్నారు. గతంలో వర్షాకాలంలో మాత్రమే డెంగ్యూ ప్రభావం ఉండగా ఇప్పుడు చలికాలం, వేసవికాలంలోనూ డెంగ్యూ విజృంభిస్తోంది. జిల్లాలో బోనకల్లు, చింతకాని, ఖమ్మంతోపాటు పలు మండలాల్లో డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆంధ్రా సరిహద్దున ఉన్న మండలాలతోపాటు జిల్లా కేంద్రమైన ఖమ్మంలో డెంగ్యూ లక్షణాలతో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ప్రధానంగా నాగార్జునసాగర్ కాలువలు ప్రవహించే మండలాల్లోని గ్రామాల్లో వాతావరణం తేమగా ఉండటం, నీటిగుంతలు అధికంగా ఉండటం కూడా డెంగ్యూ జ్వరాలు ప్రభలుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో డెంగ్యూ మరణాలు లేవని ఆరోగ్యశాఖ చెబుతున్నా ప్రతి ఏటా ఈ లక్షణాలతో మరణాలు కూడా సంభవిస్తున్నాయి. డెంగ్యూ బాధితులకు తీవ్ర జ్వరం, చలితోపాటు ప్లేట్‌లెట్స్ 10వేల వరకు పడిపోవడం జరుగుతుంది. ప్లేట్‌లెట్స్ పడిపోవడం వల్ల జ్వరబాధితులు మరింత బలహీనపడి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు.



డెంగ్యూ వ్యాప్తికి కారణాలు..

డెంగ్యూ వ్యాధి అర్బోవైరస్ జాతికి చెందిన సూక్ష్మజీవి వల్ల వస్తుంది. ఎడిస్ ఈజిప్ట అనే దోమ కాటుతో ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వ్యాప్తిచెందడంతో డెంగ్యూ వస్తుంది. అశ్రద్ధగా ఉంటే ప్రాణానికే ముప్పు సంభవించే ప్రమాదముంది. రాత్రివేళ కంటే పగటివేళ కుట్టే టైగర్ దోమ వల్ల కూడా డెంగ్యూ జ్వరం వచ్చే ప్రమాదం అధికంగా ఉంది. ఉన్నట్టుండి తీవ్ర జ్వరం, భరించలేని తలనొప్పి, కళ్లు తెరవడం కష్టంగా ఉండటం, నొప్పిగా ఉండటం, చర్మంపై దద్దులు కనిపించడం, కండరాలు, కీళ్లనొప్పులు, అధికంగా దాహం వేయడం, ప్లేట్‌లెట్స్ పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

డెంగ్యూకు అపరిశుభ్రతే కారణం

ప్రధానంగా తేమగా ఉన్న ప్రదేశాలు చెట్లు, మొక్కలు అధికంగా ఉన్నచోట, కొబ్బరిబోండాలు, పాతటైర్లు, కుండలు, వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ సిమెంటు డ్రమ్ములు, ఖాళీ డబ్బాలు ఉన్నచోట దోమల వ్యాప్తి అధికంగా ఉంటుంది. గృహాల్లో ఉండే పాత కూలర్లు, పాత సామాన్లలో సైతం దోమలు వ్యాప్తి చెందుతాయి. నీరునిల్వ ఉండే పాత్రలు, ట్యాంకుల వద్ద కూడా మూత లేకపోవడం వల్ల దోమలు వ్యాప్తిచెందుతాయి. దోమలు వ్యాప్తిచెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమ మెస్‌లు వాడటం వంటి చర్యలు చేపట్టాలి.

నిర్లక్ష్యంతో ప్రమాదం..

ఒక వ్యక్తికి డెంగ్యూ జ్వరం వస్తే రూ.50వేల నుంచి లక్షా 50వేల వరకు వైద్యం కోసం ఖర్చవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం లేక 'ప్రైవేటు'కు వెళ్లి చికిత్సలు పొందుతున్నారు. ప్లేట్స్‌లెట్స్ పడిపోవడంతో భయపడుతున్న జ్వర బాధితులు హైదరాబాద్, విజయవాడ ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. జిల్లాలో దోమల నివారణ కోసం అటు వైద్య ఆరోగ్యశాఖ, మలేరియా నివారణ, మునిసిపాలిటీ కార్పొరేషన్, గ్రామ పంచాయతీలు కార్యక్రమాలు చేపడుతున్నా అవి తుతూమంత్రంగానే సాగుతున్నాయి. పరిశుభ్రతపై దృష్టిసారించకపోవడంతో డ్రైనేజీ కాలువలు, మురికి గుంతల నుంచి దోమల వ్యాప్తి అధికంగా ఉంటోంది. దోమ తెరలు వినియోగించుకోవడం అలవాటు లేకపోవడంతో దోమలకాటుకు గురై అనారోగ్యం చెందుతున్నారు. పంచాయతీ సర్పంచ్‌లు తమ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతతోపాటు దోమల నియంత్రణకు కూడా పకడ్బందీగా చర్యలు చేపట్టడం లేదు. ఖమ్మం వంటి కార్పొరేషన్‌లోనే దోమల నియంత్రణపై తుతూమంత్రంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఖాళీ ప్లాట్లలో చెత్తాచెదారం వేయడం, చెట్లు పెరగడంతో అక్కడ దోమలు పెరిగి పక్కనున్న గృహవాసులను కాటేస్తున్నాయి. ఖమ్మంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల దోమలు వ్యాప్తిచెంది అనారోగ్యానికి గురిచేస్తున్నాయి. డెంగ్యూ జ్వరాల నియంత్రణకు ఇప్పటికైనా జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి పరిసరాల పరిశుభ్రత, దోమల నియంత్రణ చర్యలు చేపడితేనే డెంగ్యూ నివారణ సాధ్యమయ్యే అవకాశం ఉంది.

ప్రక్షాళనకు శ్రీకారం

● రెవెన్యూశాఖపై వస్తున్న ఆరోపణలపై చర్యలు
● త్వరలో తహసీల్దార్ల బదిలీలకు యోచన
● పనితీరు ఆధారంగానే మండలాల కేటాయింపు ?
● కసరత్తు చేస్తున్న కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్: జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాలనకు కలెక్టర్ కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. అందులో భాగంగా త్వరలోనే తహసీల్దార్ల బదిలీలు చేపట్టునున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో రెవెన్యూ వ్యవస్థలో అవినీతి పెరిగిపోయిందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు చేపడుతున్నారు. ఇటీవలి కాలంలో ఎర్రుపాలెం తహసీల్దారు ఏకంగా ప్రభుత్వ స్థలాన్ని నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమంగా ఓ వ్యక్తికి కట్టబెట్టారు. భారీగా ముడుపులు తీసుకున్నట్లు ఆమెపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ ఆమెను సీసీఎల్‌ఏకు సరెండర్ చేశారు. అంతే కాకుండా సత్తుపల్లి, వేంసూర్ మండలాల్లోనూ పట్టాపాసుపుస్తకాల అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. నకిలీ పాసు పుస్తకాలతో అక్రమంగా బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయల రుణాలు తీసుకుని జిల్లాను అప్రతిష్ట పాలు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడి రెవెన్యూ అధికారుల పాత్రపై కూడా అనేక ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో జిల్లాలో రెవెన్యూ అధికారుల మార్పులకు కలెక్టర్ శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం. కామేపల్లిలో ఇటీవలే తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఓ అధికారి కలెక్టర్ ఆదేశాలను సక్రమంగా చదవకుండానే పట్టాపుస్తకాలను రద్దుచేసినట్లు సమాచారం. దీంతో అవాక్కయిన అధికారులు ఆమె చేసిన నిర్వాకాన్ని సరిచేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలిసింది. ఇలాంటి సంఘటనల నేపథ్యంలో తహసీల్దార్ల పనితీరు ఆధారంగా ఈ సారి మార్పులు చేర్పులకు కలెక్టర్ కసరత్తు చేస్తున్నారని తెలుస్తోంది.

పది రోజుల్లో...!

జిల్లాలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారుల వివరాలను, వారి పనితీరుపై ఇప్పటికే కలెక్టర్ నివేదికలు తెప్పించుకున్నట్లు తెలిసింది. వాటి ఆధారంగా మార్పులు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ మార్పుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా మార్పులు చేయనున్నట్లు సమాచారం. ప్రభుత్వం త్వరలో భూరికార్డుల సవరణ, సమగ్ర భూసర్వేను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా ఈ సర్వేను నిర్వహించేందుకు సమర్ధవంతమైన అధికారులకు బాధ్యతలను అప్పగించాలన్నది కలెక్టర్ ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉన్నతాధికారుల అనుమతిని కూడా కలెక్టర్ పొందినట్లు సమాచారం. అన్ని కుదిరితే పది రోజుల్లో ఈ మార్పులు చేర్పులు చేపట్టనున్నట్లు సమాచారం. దీనితో పాటు ఇటీవలే డిప్యూటీ తహసీల్దార్ల నుంచి పదోన్నతి పొందిన వారికి అవగాహన లేని కారణంగా వారికి, తహసీల్దార్లకు, క్షేత్రస్థాయి రెవెన్యూ సిబ్బందిలోనూ అంకితభావం పెంపొందించేలా పనిలో పారదర్శకత కోసం కలెక్టర్ వారికి ప్రత్యేక తర్ఫీదును ఇవ్వడానికి కూడా యోచిస్తున్నట్లు తెలిసింది. ఆదివారం సీఎంతో సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రెవెన్యూశాఖలో పలు కీలక నిర్ణయాలను అమలు చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది.



పాసుపుస్తకాలు రద్దుకావడంతో కామేపల్లి మండల తహసీల్దారుతో వాగ్వాదానికి దిగుతున్న రైతులు (ఫైల్)

నేడు ఎన్‌టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

బోనకల్: బోనకల్‌లో ఆదివారం ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు నాదెండ్ల కిషోర్ శనివారం తెలిపారు. వైద్య శిబిరంలో పలు వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకొని మందులు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగివుండాలి

● జిల్లా న్యాయసేవాధికారిసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్

మధిర టౌన్: చదువుకునే దశ నుంచే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరముందని ఖమ్మంజిల్లా న్యాయసేవ అధికారిసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్ సూచించారు. శనివారం మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాలలో మధిర న్యాయసేవసంఘం ఆధ్వర్యంలో న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి వినోద్‌కుమార్ మాట్లాడుతూ కాలానుగుణంగా విద్యావ్యవస్థలో అనేక మార్పులొచ్చాయని, దేశంలోని చట్టాలన్నింటికీ భారత రాజ్యాంగమే మార్గదర్శకమని.., రాజ్యాంగం యొక్క ఉన్నతిని వివరించారు. మహిళలకు సమాన ఆస్తిహక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, సివిల్, క్రిమినల్ చట్టాలను వివరించారు. ఈకార్యక్రమంలో మధిర మున్సిఫ్‌కోర్టు మెజిస్ట్రేట్ రాజేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ అంజన్‌బాబు, బార్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు చావలి రామరాజు, దిరిశాల జగన్మోహన్‌రావు, ఈవీ.ప్రభాకర్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి: బొబ్బిళ్లపాటి


మాట్లాడుతున్న నాయకులు

ఎర్రుపాలెం: మండలంలో వినాయకచవితి సందర్భంగా పూజలు నిర్వహించే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని తెలంగాణ జాగృతి మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొబ్బిళ్లపాటి బాబురావు తెలిపారు. శనివారం రామన్నపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంగులతో ఉన్న విగ్రహాలను నీళ్లలో కలపడం వల్ల కలుషితమవుతాయన్నారు. విద్యార్థులు అన్ని గ్రామాలలో మట్టి విగ్రహాలు పెట్టించేందుకు కృషిచేయాలనికోరారు. ఈసమావేశంలో తెలంగాణ జాగృతి నాయకులు కె.పాశాంత్, బి.రమేష్, సందీప్, శ్రీకాంత్, షరాక్, వరుణ్, సోనుకుమార్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా ఫొటోగ్రాఫర్స్‌డే


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మధిర: మధిర మండల ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో శనివారం ఫొటోగ్రాఫర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో ఫొటోగ్రాఫర్లంతా భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ సంఘం నాయకులు గోకర్ల చంద్రం, శ్రీధర్, సాంబశివరావు, ఆదూరి విజయ్, ఆదూరి ప్రకాష్, నవీన్, నాగభూషణం, లిక్కి రవి, శ్రీను, మీరా, వినయ్, నల్లపు రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకా పంపిణీ


మధిరలో టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

మధిర టౌన్: మండలంలో 1303మంది చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేసినట్టు మాటూరుపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ తెలిపారు. శనివారం మధిర పట్టణంతోపాటు మండలంలోని పది గ్రామాల్లో 14ప్రభుత్వ, ఒక ప్రైవేట్ పాఠశాలతో కలిపి మొత్తం 1303మంది చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా టీకాలు వేశామని వివరించారు. మండలంలో మూడోరోజు ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఎన్‌హెచ్ఎం ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ కళావతిబాయి పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో పద్మావతి, హెల్త్ సూపర్‌వైజర్లు దానయ్య, భాస్కర్‌రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని మామునూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సర్పంచ్ రమణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం తట్టు, రుబెల్లా నివారణ టీకాలను ప్రారంభించారు. బనిగండ్లపాడు వైద్య సిబ్బంది తరగతుల వారీగా విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తొమ్మిది నెలలనుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా ఈటీకాలను ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా.వినయ్ ఆనంద్, క్లస్టర్ ప్రసన్నకుమారి, హెచ్ఎస్ వోలు వెంకయ్య, లక్ష్మీకాంతమ్మ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోనకల్‌లో: మండలంలోని 11 పాఠశాలల్లో 669మంది చిన్నారులకు శనివారం వైద్యాధికారులు ఎమ్మార్ టీకాలు వేశారు. వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యార్థులందరికీ టీకాలు వేస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శ్రీనివాసరావు, సిబ్బంది రాజశేఖర్, స్వర్ణమారుతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలతో కాలం వెళ్లదీస్తోంది: సీపీఎం


మాట్లాడుతున్న పొన్నం

మధిర టౌన్: అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం హామీలతోనే కాలం వెళ్లబుచ్చుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు ఆరోపించారు. శనివారం మధిరలోని బోడేపూడి భవన్‌లో జరిగిన మండలకమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. దళితులకు మూడెకరాల భూమి అని చెప్పి ఆమాటే విస్మరించిందని, పోడుభూములు సాగుచేసే గిరిజనులకు పట్టాలిస్తామని చెప్పి ఇప్పుడు వారిని ఆభూముల నుంచి వెళ్లగొడుతోందని ఆరోపించారు. ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, బీసీలకు అది చేస్తాం, ఇది చేస్తామని కేవలం హామీలతోనే సరిపుచ్చుతోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న పత్రికల గొంతు నొక్కాలని చూస్తోందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మందా సైదులు, నాయకులు కట్టా గాంధీ, వనమా కృష్ణ, పూట్ల శంకర్రావ్, వనమా నర్సింహారావు, కిషోర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆదాయ, కులధ్రువీకరణ సర్టిఫికెట్లు ఇవ్వాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు

మధిర టౌన్: విద్యార్థులకు ఆదాయ, కులధ్రువీకరణ సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు మధు కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకోసం మీసేవలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తహసీల్దార్ కార్యాలయంలో నెలతరబడి జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం డీటీ ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి, సాయి, వంశీ, తేజ, జగదీష్, స్వాతి, నిహారిక పాల్గొన్నారు.

ప్రమాదకరంగా వంతెన నిర్మాణం


ప్రమాదకరంగా ఉన్న ప్రదేశం

ముదిగొండ: మండలపరిధిలోని ఖమ్మం-వల్లభి రహదారిలో వంతెన నిర్మాణం జరుగుతున్న క్రమంలో పిల్లర్లకోసం భారీ గుంతలు తీసి ఇనుప చువ్వలతో వదిలేశారు. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన రోడ్డులో బస్సులు, ఆటోలు, లారీలు తిరుగుతుంటాయి. నిర్మాణంలో ఉన్నఈవంతెన వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయకపోవడంతో రాత్రుళ్లు వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత


చెక్కును అందజేస్తున్న దయాకర్‌రెడ్డి

బోనకల్: మండలంలోని పలు కుటుంబాలకు శనివారం ఎంపీ కార్యాలయంలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎంపీ క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఉమ్మినేని కృష్ణ, చిలకా ఏసురత్నం, తోటకూర అనంతరాములు పాల్గొన్నారు.-

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు


జమలాపురంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: జమలాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి పంచామృతాలతో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పలు రకాల పూలమాలలతో స్వామివారిని అలంకరించారు. ఆలయ ఈవో రమణమూర్తి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, అన్న ప్రసాదాలను అందించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను పల్లకీలో కూర్చోబెట్టి గిరి ప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, అర్చకులు, సిబ్బంది ఆంజనేయులు, విజయ పాల్గొన్నారు.

అన్నదానం వితరణ

మధిర: మధిరలోని వర్తకసంఘం కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. హరికృష్ణప్రసాద్, పద్మ, రాయల శ్రీనివాసరావు, నాగమణి దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు.. నేనే మంత్రి
● వాసవి	లై

ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

వైరా: ఠాగూర్ విద్యాలయంలో నిర్వహిస్తున్న తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి వచ్చేనెల నాల్గోతేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా వచ్చేనెల నాల్గోతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని వివరాల కోసం కృష్ణారావు సెల్‌నెంబర్ 9440504674, 9490909008ను సంప్రదించాలని సూచించారు.

ఎడతెరిపిలేని వర్షం

● స్తంభించిన జనజీవనం ● నిండుతున్న చెరువులు అన్నదాతల్లో ఆనందం

ఏన్కూరు: మండలంలో గత రెండురోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. శనివారం ఉదయం నుంచి కురిసిన వర్షంతో ఏన్కూరు, టీఎల్‌పేట, జన్నారం, కేసుపల్లి, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో పత్తి, మిర్చి పొలాల్లో నీళ్లు నిలిచిపోయాయి. చెరువులు, వాగులు, వంకల్లోకి నీరు చేరింది. సుమారు మూడు సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వర్షం మూలంగా గ్రామాల్లోని అంతర్గత రోడ్లన్నీ బురదమయంగా మారాయి. కొన్నిచోట్ల రోడ్లపై నీళ్లు నిలిచిపోయాయి.

కారేపల్లి: మండలంలోని అన్నిగ్రామాలలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వ్యాపారాలు లేక ఆప్రాంతంలో మురుగునీరు చేరడంతో వారు అనేక అవస్తలు పడ్డారు. బారీ వర్షనికితోడు పలుమార్లు విత్యుత్ సరఫరాలో అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షంతో చెరువుల్లో, కుంటల్లోకి భారీగా నీరు చేరుతుంది.


నిండిన పెద్దమునగాల చెరువు


జన్నారంలో పత్తిచేలోకిచేరిన నీరు


కారేపల్లిలో వర్షం కురుస్తున్న దృశ్యం

కొణిజర్ల: రెండురోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షంతో మండలంలోని చెరువులు నిండుకున్నాయి. ప్రజలు ఇంటినుంచి బయటకి రాలేని పరిస్థితి. శనివారం 38.2 మి.మీ వర్షం నమోదు అయింది. అంతర్గత రహదారులన్ని చిత్తడిగా మారాయి. మండల పరిధిలోని పెద్దమునగాల, కొణిజర్ల, తనికెళ్ళ, పల్లిపాడు, దిద్దుపుడి, అనంతారం చెరువులన్ని వర్షపు నీటితో నిండి కళకళలాడుతున్నాయి. మరో రెండు రోజులు ఇలాగే వర్షాలు కురుస్తే మండలంలోని వాగులన్ని పొంగిపొర్లే అవకాశం ఉంది. పత్తిపొలాల్లో నీళ్లు చేరాయి. రైతులు వాటిని బయటకు పంపించే పనిలో నిమగ్నమయ్యారు.

సినిమాలు

వైరా- వాసవీ

లై

ఏన్కూరు- లక్ష్మీనరసింహా

ఫిదా

నిలకడగా రిజర్వాయర్ నీటిమట్టం

వైరా: మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ నీటిమట్టం 15.1అడుగులతో నిలకడగా ఉంది. శుక్రవారం మధ్యాహ్నం వరకు 14.6అడుగులతో ఉన్న రిజర్వాయర్ నీటిమట్టం శనివారం ఉదయం 15.1అడుగులకు చేరుకొని స్థిరంగా ఉంది.ముసురుపట్టి సన్నటి వర్షపుజల్లులు పడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో రిజర్వాయర్ నీటిమట్టం పెరగటం లేదు. శుక్రవారం వైరాలో 38మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

కృషి సంచయ యోజన కింద విద్యుత్ మోటార్లు, ఇంజన్లు

రైతులు దరఖాస్తు చేసుకోవాలి: ఏవో

ఏన్కూరు: మండలానికి ప్రధానమంత్రి కృషి సంచయయోజన పథకం కింద 50 విద్యుత్ మోటార్లు, 50ఆయిల్ ఇంజన్లు మంజూరయ్యాయని మండల వ్యవసాయ అధికారి బాలాజీ తెలిపారు. కావల్సిన రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం జీరాక్స్‌లు, మీసేవ పహణి, మూడు పాస్‌పోర్టుసైజు ఫొటోలతో దరఖాస్తులు ఈనెల 23 లోగా చేసుకోవాలని, డీడీకి సంబంధించిన వివరాలను వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఏవో కోరారు.

నేడు డీవైఎఫ్ఐ మండల మాహాసభ

కారేపల్లి: మండల డివైఎఫ్ఐ మహాసభ అదివారం కారేపల్లిలో జరుగుతుందని ఆసంఘం నాయకులు కొండపల్లి నరేందర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహసభలో జిల్లా, మండల నాయకులు పాల్గొంటారని, ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలన్నారు.

'ఫొటోగ్రఫీతో జ్ఞాపకాలు పదిలం'


ఫొటోగ్రాఫర్లను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరాలో శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు సంస్థలు ఫొటోగ్రాఫర్లను సన్మానించాయి. వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లు రాజు, రాజారావును సత్కరించారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ మధురజ్ఞాపకాలను పదిలంగా నిలిపేది కాలంతోపాటు అపురూప దృశ్యాలను కళ్లముందు ఉంచేది ఫొటోలేనని పేర్కొన్నారు. యు.శ్యాంబాబు, ఏడునూతల బుచ్చిరామారావు, మాదినేని సునీత, నంబూరి మధు, పుతుంబాక రామసీతమ్మ, లగడపాటి ప్రభాకర్, నాళ్ల నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు చావా నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు నాగబత్తిని భాస్కర్‌రావు, నాగవేణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ వైరా మండల అధ్యక్షుడు ఆదూరి ప్రేమ్‌కుమార్, అవుట్‌డోర్ ఫొటోగ్రాఫర్ రాజును సన్మానించారు. వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు గుజ్జర్లపూడి దేవరాజు, మెండెం ఇసాక్‌బాబు, మాదినేని దుర్గాప్రసాద్, పూర్ణకంటి రామారావు, బత్తుల లింగారావు, కొమ్ము సైదులు, రాంబాబు, నల్లగట్ల నాగేశ్వరరావు, తిరుపతిరావు, రాము, ఉయ్యూరి సత్తిగౌడ్, శనగ ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

బురదకూపంగా రిజర్వాయర్ రహదారి


అధ్వానంగా రిజర్వాయర్ రహదారి

వైరా: అత్యంత జనరద్దీ, ప్రాధాన్యం కల్గిన వైరా రిజర్వాయర్ రోడ్డు బురదకూపంతో జావగారిపోతుంది. ఈ బురదరోడ్డుతో స్థానికులు ఇతర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం కోసం ఈ రోడ్డును మూడునెలల కిందట అడ్డగోలుగా తవ్వేశారు. ఈ రోడ్డు దుస్థితిపై 'ఆంధ్రజ్యోతి'లో వరుస కథనాలు రావడం, కాంట్రాక్టు సిబ్బందిని సీపీఎం నాయకులు ఇతరులు నిలదీయటంతో మొక్కుబడిగా ఇటీవల ఈ రోడ్డులో కొన్నిమీటర్ల దూరం సిమెంట్ కాంక్రీట్ నిర్మించారు. ఇంకా రెండొంతులు రోడ్డును బీటీ అంచును తవ్వి పైపులైన్ నిర్మించారు. అది మొత్తం కుంగిపోయి బురదకూపంగా మారింది. ఏదైనా వాహనం పక్కకు వెళితే ఆకందకంలో దిగబడే ప్రమాదముంది. తవ్విన మట్టి మొత్తం రోడ్డు పక్కన పోయటంతో వర్షానికి మట్టిమొత్తం రోడ్డుపైకి వచ్చి రొచ్చుగా తయారైంది. వైరా రిజర్వాయర్‌కు, పర్యాటక కేంద్రానికి వెళ్లేందుకు ఈ రోడ్డు ఎంతో కీలకంగా ఉంది. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా మరమ్మతులు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

లయన్స్‌క్లబ్ సహకారంతో చేతిపంపు నిర్మాణం

వైరా: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైరాలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో పుతుంబాక రామసీతమ్మ రూ.20వేల ఆర్థిక సాయంతో బోరుబావిని నిర్మించారు. ఈ పాఠశాల ఆవరణంలో శనివారం రామసీతమ్మ, లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పుతుంబాక కృష్ణమూర్తి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా బీటెక్ చదువుతున్న పేద విద్యార్థిని కృష్ణమాధవికి రూ.ఐదువేలు ఆర్థికసాయం చేశారు. ఇదే పాఠశాలలో నాగబత్తిని సాయిసత్పది పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్‌చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యు.శ్యాంబాబు, ఏడునూతల బుచ్చిరామారావు, మాదినేని సునీత, నంబూరి మధు, లగడపాటి ప్రభాకర్, నాళ్ల నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, ప్రధానోపాధ్యాయుడు చావా నాగేశ్వరరావు, ఉపాధ్యాయుడు నాగబత్తిని భాస్కర్‌రావు, నాగవేణి పాల్గొన్నారు.


బోరుపనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం, విద్యార్థికి ఆర్థికసహాయం చేస్తున్న దాతలు

శిథిలావస్థలో పోలంపల్లి పాఠశాల

కూలేందుకు సిద్ధంగా భవనం

ఆందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రమాదం జరుగక ముందే అధికారులు స్పందించాలని

విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు


శిథిలావస్థలో పోలంపల్లి పాఠశాల


శ్లాబ్ పెచ్చులూడుతున్న భవనం

కారేపల్లి: మండలం పరిధిలోని పోలంపల్లి ప్రభుత్వ పాఠశాల భవనం ఏక్షణానైనా కూలేందుకు సిద్దంగాఉంది. పురాతనకాలంలో నిర్మించిన పాఠశాలలో విద్యార్థులు చదువుతున్నారు. చిన్న వర్షం కురిసిన అంత కురుస్తుందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. వర్షం వస్తే వరండలో చదువులు చెప్పుదామన్న వరండసైతం కురుస్తుందన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో పాఠశాల బయటనే ఉంచుతున్నట్లు తెలిపారు. గోడలు నానిపోయివున్నాయని, ఇప్పటికే పైనుంచి స్లాబ్‌పెచ్చులు ఊడి విద్యార్థులపై పడుతున్నాయని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎటువంటి ప్రమాదం జరుగ క ముందే మేల్కోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

చత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో చత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయూమ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాక్‌డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కిన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్ ; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుజేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడి టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్ట్‌కు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$
(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right\} \div \left\{(14)^2 \times (529)^{\frac{1}{2}}\right\} = ?$
(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25
(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8
(5) None of these

5. $\frac{(22 \times 5 + 8^2 + 4^2)^2}{12 \times 25 \times 6 + 36 \times 2} + \frac{85 \times 240 \times 750}{51 \times 8 \times 100} + \frac{800 \times 289}{17 \times 25} = ?$
(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?
(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?
(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?
(1) 42% (2) 41% (3) 40% (4) 39%
(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?
(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?
(1) 47% (2) 54% (3) 57% (4) 50%
(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411
(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?
(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14
(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899
(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?
(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?
(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.
(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s
(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?
(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356} \times \sqrt{?}}{\sqrt{6084}} = 11$
$\Rightarrow \frac{66 \times \sqrt{?}}{78} = 11$
$\Rightarrow \sqrt{?} = \frac{78 \times 11}{66} = 13$
$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2} + \left(1 \div 2\frac{8}{9}\right) - 3\frac{1}{13} = ?$
$= \frac{9}{2} + \left(1 \times \frac{9}{26}\right) - \frac{40}{13}$
$= \frac{9}{2} + \frac{9}{26} - \frac{40}{13}$
$= \frac{117 + 9 - 80}{26}$
$= \frac{46}{26} = \frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}} \times 207 \times (343)^{\frac{1}{3}}\right] \div \left[(14)^2 \times (529)^{\frac{1}{2}}\right]$
= (21 × 207 × 7) ÷ (196 × 23)
$= \frac{21 \times 207 \times 7}{196 \times 23} = 6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25
$\Rightarrow$ 1457.58 – ? = 1294.25
$\Rightarrow$? = 1457.58 – 1294.25
= 163.33

5. (4) $\frac{(22 \times 5 + 8^2 + 4^2)^2}{12 \times 25 \times 6 + 36 \times 2} + \frac{85 \times 240 \times 750}{51 \times 8 \times 100} + \frac{800 \times 289}{17 \times 25}$
$= \frac{(110 + 64 + 16)^2}{100} + 375 + 544$
$= \frac{36100}{100} + 919$
= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total
$= 150 \times \frac{70}{100} + 120 \times \frac{50}{100} + 50 \times \frac{56}{100} + 50 \times \frac{58}{100} + 100 \times \frac{57}{100} + 200 \times \frac{54.5}{100}$
= 105 + 60 + 28 + 29 + 57 + 109
= 388

7. (4) Required average
$= \frac{50}{5 \times 100} \times (52 + 56 + 70 + 64 + 48)$
$= \frac{1}{10} \times 290$
= 29

8. (2) Required percentage (%)
$= \left[\frac{50 \times \frac{54}{100}}{120 \times \frac{55}{100}} \times 100\right]\%$
$= \left(\frac{27}{66} \times 100\right)\%$
= 40.90% ≈ 41%

9. (5) Required difference
$= \left(50 \times \frac{52}{100} + 200 \times \frac{57}{100}\right) - \left(50 \times \frac{56}{100} + 150 \times \frac{48}{100}\right)$
= (26 + 114) – (28 + 72)
= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam
$= 150 \times \frac{56}{100} + 120 \times \frac{40}{100} + 50 \times \frac{48}{100} + 50 \times \frac{46}{100} + 100 \times \frac{53}{100} + 200 \times \frac{52.5}{100}$
= 84 + 48 + 24 + 23 + 53 + 105
= 337
$\therefore$ Required % $= \left(\frac{337}{670} \times 100\right)\%$
≈ 50.29 %
≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows:
3 × 2 + 5 = 11
11 × 3 – 6 = **27**
27 × 4 + 7 = 115
115 × 5 – 8 = 567
567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:
326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625
219.0625 ÷ 2.5 + 2.5 = 90.125
90.125 ÷ 3.5 + 3.5 = 29.25
29.25 ÷ 4.5 + 4.5 = 11
11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:
5 × 4 + 3 = 23
7 × 3 + 3 = 24
9 × 2 + 3 = **21**
11 × 1 + 3 = 14


14. (5) The number series is as follows :
$19 + 2 \times 2^3 = 35$
$35 + 2 \times 3^3 = 89$
$89 + 2 \times 4^3 = 217$
$217 + 2 \times 5^3 =$ **467**
$467 + 2 \times 6^3 = 899$

15. (3) The number series is as follows:
19 29 47 77 125 **200**
+10 +18 +30 +48 +75
+8 +12 +18 +27
×1.5 ×1.5 ×1.5

16. (1) Let the no. of filler pipe = x
$\therefore$ No. of empty pipe = $8 - x$
ATQ, $\frac{8 - x}{6} - \frac{x}{8} = \frac{1}{6}$
$\Rightarrow \frac{4(8 - x) - 3x}{24} = \frac{1}{6}$
$\Rightarrow 32 - 4x - 3x = 4$
$\Rightarrow 7x = 28$
$\Rightarrow x = 4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s
In 10 sec, it will cover $10x$ cm.
$\therefore$ Distance covered by the smaller wheel in one revolution
$= 2 \times \frac{22}{7} \times 3.5 = 22$ cm
$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec
$= \frac{10x}{22} = \frac{5x}{11}$ .... (i)
Distance covered by bigger wheel in 10 sec = $(1980 - 10x)$ cm
$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $= \frac{1980 - 10x}{44}$ ....(ii)
ATQ,
$\frac{5x}{11} = \frac{1980 - 10x}{44}$
$\Rightarrow 20x + 10x = 1980$
$\Rightarrow 30x = 1980$
$\Rightarrow x = \frac{1980}{30} = 66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.
Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఓఎన్‌జీసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 27
హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి
వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)
అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.
వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)
ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఓఎన్‌జీసికి అప్లయ్ చేసుకోవాలి
యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
యుజిసి నెట్ 2017 : నవంబరు 5
యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in
ఓఎన్‌జీసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి
ఓఎన్‌జీసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
ఓఎన్‌జీసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో
వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**
విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24
వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు
అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న
పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు
దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.nationalfertilizers.com

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్)
అర్హత: డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nls.ac.in


కొణిజర్లలో...


ఖమ్మంలో మున్నేరు ఉధృతి

జిల్లా అంతటా వర్షం

- సగటున 3.2సెంటీమీటర్ల వర్షపాతం
- పెనుబల్లి, సత్తుపల్లిలో అత్యధికంగా ఐదు సెంటీమీటర్లు
- మున్నేరుకు పెరిగిన వరద

ఖమ్మం కలెక్టరేట్: జిల్లాలో శనివారం కూడా వర్షం కొనసాగింది. రోజంతా ముసురుతో జనజీవనం స్తంభించింది. దాదాపు 21మండలాల్లోనూ వర్షం కురిసింది. వర్షంతో ప్రజలు బయటకు రాలేక పోయారు. బంగాళఖాతంలో అల్పపీడన ద్రోణితో జిల్లా సగటున 3.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. జిల్లాలో అత్యధికంగా పెనుబల్లిలో 5.6, సత్తుపల్లిలో 5.4, వేంసూర్‌లో 4.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. జిల్లా వ్యాప్తంగా 1నుంచి 3సెంటీమీటర్ల వర్షం 10 మండలాల్లోనూ, 3నుంచి 6సెంటీమీటర్ల వర్షం 10మండలాల్లోనూ నమోదయ్యింది. ఈ వర్షాలు పత్తికి నష్టం కలిగించే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.
ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షంతో చేలల్లో నీళ్ల నిలిచిపోయి పత్తి ఎర్రబారే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.. జిల్లా వ్యాప్తంగా మండలాల్లో నమోదయిన వర్షపాతం వివరాలు ఇలా.. (మిల్లీమీటర్లలో)

సింగరేణి 21.2 మిల్లీ మీటర్లు, కామేపల్లి 22.2, ఖమ్మం రూరల్ 17.4,తిరుమలాయపాలెం 29.4, కూసుమంచి 31.8, నేలకొండపల్లి 23.6, ముదిగొండ 27.2, చింతకాని 15.6, ఖమ్మం అర్బన్29.2, కొణిజర్ల 38.4, ఏన్కూరు 29, కల్లూరు 32.8, పెనుబల్లి 56.8, సత్తుపల్లి 54.2, వేంసూర్ 48.6, తల్లాడ 35.8, వైరా 32.8, బోనకల్ 44.2, మదిర 34.6, ఎర్రుపాలెం 26.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. దీనితో పాటు ఖమ్మం నగరంలోని మున్నేరుకు వరద నీరు వచ్చి చేరుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పలు చెరువులు, కుంటలు వర్షపు నీటితో కళకళలాడుతున్నాయి.

కూలిన దశాబ్దాలనాటి చింతచెట్టు

మధిర: కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మంజిల్లా మధిర పట్టణం లోని దర్గా వద్ద ఉన్న మూడు శతాబ్దాల నాటి చింత చెట్టు కూలింది. శనివారం తెల్లవారుజామున చెట్టు నేలకొరిగింది. ఈ చెట్టు కిందనే ప్రతి సంవత్సరం ముస్లింలు ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇంతకాలం తమకు నీడనిచ్చి సేదదీర్చిన చెట్టు ఒక్కసారిగా కూలిపోవడంతో తమ కుటుంబసభ్యుడిని కోల్పోయినట్టుగా ఉందని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేశారు.


మధిరలో కూలిన మూడు శతాబ్దాలనాటి చింతచెట్టు


ఏన్కూరులో పత్తి చేలో నిలిచిన నీరు



నగరంలో హీరోయిన్ పూజా హెగ్దే సందడి

ఖమ్మం సాంస్కృతికం : వర్ధమాన నటి దువ్వాడ జగన్నాధం చిత్రం ఫేం పూజా హెగ్దే శనివారం నగరంలో సందడి చేశారు. నగరంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఇంతమంది అభిమానులు ఉన్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రేక్షకులకు అభివాదం చేస్తూ పొడిపొడి మాటలతో సందడి చేశారు.

జిల్లాలో జనసేన

7న ఉమ్మడి జిల్లా శిబిరం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

జిల్లా రాజకీయాల్లోకి జనసేన కూడా ప్రవేశించబోతుంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇప్పటికే రాజకీయ శిబిరాలు ప్రారంభించిన జనసేన వచ్చే నెల 7న ఖమ్మంలోని ఎంబీ గార్డెన్‌లో జనసేన రాజకీయ శిబిరం నిర్వహించబోతున్నట్టు జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ హీరో పవన్‌కళ్యాణ్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. రాజకీయాల పట్ల ఉత్సాహం కలిగిన మేధావులు, ఆయా రంగాల ప్రముఖులు, యువతీయువకులు ఈ శిబిరంలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాలకు కలిపి ఈ జనసేన శిబిరం జరగబోతుంది. అయితే ఈ శిబిరాలకు హాజరయ్యే వారు ముందుగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పేస్‌బుక్ పేజీ ద్వారా వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోని వారు శిబిరం వద్ద కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చని కూడా ఆ ప్రకటనలో వివరించారు. జనసేన తలపెట్టిన ఈ యజ్ఞంలో అందరూ పాల్గొనాలని పవన్‌కల్యాణ్ విడుదల చేసిన ప్రకటనలో సూచించారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఇప్పటికే జనసేన శిబిరాలు జరిగాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరగబోతున్న రాజకీయ శిబిరాన్ని విజయవంతం చేసేందుకు జనసేన కార్యకర్తలు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించారు. జనసేన రాకతో జిల్లాలో ఇతర పార్టీలతోపాటు జనసేన కూడా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోలేదు.

- నియంత్రణకు రూ. వందల కోట్లు ఖర్చు
- రూ.500 కోట్లకు పెరిగిన మస్కిటో రీఫిల్, కాయిల్స్ వ్యాపారం
- మలేరియా, డెంగ్యూలతో దేశంలో ఏటా 1500 మంది మృతి
- రెండు జిల్లాల్లో వెయ్యి మురికి వాడల పరిధిలో పాల్సిఫారం కేసులు అధికం



దోమ.. ప్రాణాలు తీస్తోంది

భద్రాచలం: దోమ.. ఈ రెండు అక్షరాల పేరు వింటేనే ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు హడలెత్తుతున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. పగలు, రాత్రి అనే బేధం లేకుండా దోమలు ఏజెన్సీ ప్రాంతాల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో మైదాన ప్రాం తాల్లోనూ దోమల బెడద పెరుగుతోంది. దీనికి కారణం పరిసరాల అపరిశుభ్రత, పారిశుధ్య లోపం కారణాలు. ఆశ్చర్య కరమైన విషయం ఏమిటంటే దోమల నియం త్రణ కోసం దేశంలోని 29 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రజలుమ ఏటా రూ.500 కోట్లు వెచ్చిస్తున్నారని అంచనా. ఇంత భారీ మొత్తంలో దోమల నియంత్రణకు చర్యలు చేపడుతున్నా ఫలితం ఉండటం లే దు. మలేరియా, డెంగ్యూల కారణంగా ఏటా 1500 మందికి పైగా దేశంలో మృతి చెందు తున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నేడు ప్రపంచ దోమల దినాన్ని పురస్కరిం చుకొని ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

తొలుత గుర్తించింది డా. రోనాల్డ్ రాస్. .

ప్రపంచ దోమల దినోత్సవం అనగానే మనకు మొదట గుర్తుకు వచ్చేది డా. రోనాల్డ్ రాస్. ఉత్తరాఖండ్‌లోని ఆలంవోరా అనే చోట జన్మించిన ఆయన మలేరియా పారాసైట్ గుర్తించేందుకు అనేక పరిశోదనలు చేశారు. చివరకు దోమ కడుపులో బొడిపెలు లాంటివి గుర్తించారు. ఇది శరీరంలోని ద్రవాల ద్వారా లాలాజల గ్రంధుల ద్వారా గ్రంథుల్లో చేరడం దోమ కుట్టినప్పుడు అది మన శరీరంలోని రక్తంలోకి వస్తుంది. ఈ విషయాన్ని 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. ఈ తేదీనే ప్రపంచ దోమల దినోత్సవంగా గుర్తించారు. 1902లో రోనాల్డ్ రాస్‌కు దోమలపై పరిశోధనకు గాను నోబెల్ బహుమతి ప్రకటించారు

వెయ్యి గ్రామాల్లో పీఎఫ్ కేసులు అధికం

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పరిధిలోని వెయ్యికి పైగా గ్రామాల్లో పాల్సీఫారం కేసులు(పీఎఫ్) అధికంగా ఉంటున్నాయి. ఈ విషయం వైద్య ఆరోగ్యశాఖ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలోనే తేటతెల్లమైంది. ఈ గ్రామాల్లో పీఎఫ్ కేసులు, డెంగ్యూ కేసులు అధికంగా రావడానికి ప్రధానకారణం పరిసరాల అపరిశుభ్రత, పారిశుధ్య లోపం, అవగాహన రాహిత్యమని చెప్పక తప్పదు.

దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈఏడాది ఇప్పటి వరకు 480 కేసులు నమోదు కాగా ఖమ్మం జిల్లాలో డెంగ్యూ కేసులు 214 నమోదు కావడం ఆందోళన కలిగించే అంశం.

ఏసీఎం స్ప్రేయింగ్‌కే ఏటా రూ.42 లక్షలు ఖర్చు

రాష్ట్రంలో దోమల ప్రభావం ఉన్న జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లానే ప్రథమం. ఇక్కడ మలేరియా జ్వరాలు సోకకుండా ఆల్ఫాసైఫర్ మిథిన్(ఏసీఎం) 5 శాతం మందును నిర్దేశించిన 720 గ్రామాల్లో స్ప్రేయింగ్ చేస్తున్నారు. ఏటా రెండు విడతలుగా ఈ స్ప్రేయింగ్‌ను నిర్వహిస్తున్నారు. 24 పీహెచ్‌సీల్లో 180 మందిని వినియోగిస్తున్నారు. స్ప్రేయింగ్ నిర్వహించినందుకు గాను వారికి రూ.42 లక్షలు వేతనాలు కింద చెల్లిస్తున్నారు. కాగా ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యఆరోగ్యశాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి వైద్య ఉన్నతా ధికారులు, జిల్లా కలెక్టర్లతో జరిగిన కీలక సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు భద్రాద్రి జిల్లాకు అధికంగా ఏసీఎం పౌడర్‌ను కేటాయించాలని దీని ద్వారా మరిన్ని గ్రామాల్లో దోమలు నియంత్రించేందుకు వెసులుబా టు ఉంటుందని సూచించినట్లు తెలిసింది. ఖమ్మం జిల్లాలో డెంగ్యూ కేసు లు అధికంగా నమోదవుతుం డటంతో 280 గ్రామాల్లో పోకల్ స్ప్రేయింగ్‌ను, 14 గ్రామాల్లో ఏసీఎం స్ప్రేయింగ్‌ను నిర్వహిస్తున్నారు.

ఒక దోమ తెరకు రూ.300

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ జ్వరాల నుంచి నివారించేందుకు ప్రభుత్వం దోమ తెరలను అందజేస్తోంది. ఇందు కోసం ఒక్కొక్క దోమ తెరకు రూ.300 వరకు వెచ్చిస్తోంది. గత ఏడాది 51 వేల దోమ తెరలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయించగా అందులో 49,250 దోమ తెరలను ఏజెన్సీవాసులకు పంపిణీ చేశారు. తాజాగా మరో 1.50 లక్షల దోమ తెరల కోసం అధికారులు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు. కేంద్ర ప్రభుత్వం దోమ తెరలను పంపిణీ చేసే సమయంలో మూడేళ్ల యాన్యువల్ పారాసైట్ ఇండెక్స్‌ను (ఏపీఐ) పరిశీలించి అందులో ఐదు కంటే అధికంగా ఉన్న గ్రామాల్లో పంపిణీ చేసింది. అయితే తాజాగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో ఒక్క మలేరియా పాజిటివ్ కేసు వచ్చినా దోమ తెరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.

గ్రామ పంచాయతీలదే కీలక పాత్ర

దోమలను నియంత్రణలో గ్రామ పంచాయతీలదే కీలక పాత్ర.. గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణంతో దోమలు స్వైర విహారం చేస్తుంటే వాటిని నియంత్రించేందుకు పారిశుధ్య చర్యలు చేపట్టాల్సి ఉంది. గతంలో భద్రాచలం ఐటీడీఏ పీవోగా డి.దివ్య పని చేసిన సమయంలోఉమ్మడి జిల్లాలోని 275 పంచాయతీలకు ఫాగింగ్ మిషన్, స్ప్రేయింగ్ పంపులు ఇతరత్రా పరికరాలను మలేరియా కిట్ రూపంలోఅందజేశారు. చాలా చోట్ల అధికారుల పర్యవేక్షణ లోపంతో నిష్ప్రయోజనంగా ఉన్నాయనే విమర్శలున్నాయి. దోమలను నియంత్రించాలంటే ప్రతి ఏటా గ్రామ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో కీలకమవుతోంది. గతంలో ఇదే రీతిలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేట్ సెక్టారు పరిధిలోని గ్రామాల్లో సంబంధిత కంపెనీలు దోమల నియంత్రణకు చర్యలు చేపట్టేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది.




ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం వల్లే దోమలు వ్యాప్తి చెందుతున్నాయి

ఆఫీసుల్లో ఆహ్లాదం..!



మొక్కలతో కళకళలాడుతున్న ఏన్కూరు మార్కెట్ కమిటీ కార్యాలయం



పూలమొక్కలతో అందాన్ని సంతరించుకున్న రెవెన్యూ కార్యాలయం


ఏన్కూరు: ఏన్కూరులోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. హరితహారంలో భాగంగా మూడేళ్లుగా అధికారులు కార్యాలయాల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. మార్కెట్ కమిటీ కార్యాలయం, తహసీల్దార్, సహకార సంఘం కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర ఆఫీసుల్లో మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. అధికారులు, సిబ్బంది మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవడంతో కార్యాలయాలన్నీ పచ్చదనంతో ఆహ్లాదంగా కనిపిస్తున్నాయి.



మొక్కలతో కళకళలాడుతున్న పోలీస్‌స్టేషన్

ఇబ్బందుల్లో ఇంటి దీపం..!

- ఇటు ఇల్లు.. అటు ఆఫీసు
- బతుకు పోరాటంలో బహుముఖ పాత్ర
- కనిపించని ఒత్తిడితో మహిళల సతమతం
- అనారోగ్యం బారిన స్త్రీలు
- మానసికోల్లాసంతోనే రుగ్మతలు దూరం



సృష్టికి మూలం స్త్రీ. అమ్మగా, సోదరిగా, భార్యగా ఇలా వివిధ రూపాల్లో ఆమె చేసే సేవలు మరువలేనివి. అలసట ఎరుగని మనిషి 'ఆమె'. లోకానికి వెలుగునిచ్చేది సూర్యుడు. ఇంటికి వెలుగునిచ్చేది గృహిణి. ఇద్దరిదీ అలుపెరగని ప్రయాణమే. ప్రతీరోజు బాధ్యతలు నిర్వర్తించాల్సిందే. పొద్దు పొడవక ముందు వంటింట్లో పొయ్యి వెలిగించడంతో మొదలయ్యే దినచర్య.. పొద్దుపోయాక ఏ రాత్రికో ముగుస్తుంది..! కుటుంబ సభ్యుల సేవలో తరిస్తూ తిండి, నిద్రకు సైతం దూరమయ్యే మహిళలకు కొదవేలేదు. ఐదు నిమిషాలు ఆలస్యంగా లేస్తే.. ఆ ప్రభావం ఎంతో ఆమెకు మాత్రమే తెలుసు. పిల్లలకు క్యారేజీ కష్టమవ్వొచ్చు. స్కూల్ బస్సు మిస్ కావొచ్చు. టిఫిన్లు ఆలస్యం కావచ్చు. తాను కార్యాలయానికి ఆలస్యంగా వెళ్లాల్సి రావచ్చు. లేచింది మొదలు.. పనులతో యుద్ధమే. ఒక ఇల్లాలు రోజుకు దాదాపు 17 గంటలపాటు శ్రమిస్తుందట..! ఇంతచేసినా.. చివరికి ఎదురయ్యేది అవమానాలే.

- ఆంధ్రజ్యోతి, ఖమ్మం

పిల్లలతో ఎక్కువ గడపాలి..

ఈ కాలంలో తల్లిదండ్రులు పిల్లలతో గడిపే సమయం అరుదైంది. ఉదయం లేవగానే తల్లిదండ్రులు ఆఫీసులకు, పిల్లలు విద్యాలయాలకు పరిగెత్తుతున్నారు. అయితే.. మహిళలు ఒత్తిడి నుంచి బయటపడాలంటే పిల్లలతో ఎక్కువసేపు గడపాలి. అవకాశం దొరికినప్పుడల్లా ఆటపాటలతో వారిని అలరిస్తే దగ్గరవుతారు. దీనివల్ల మహిళల్లోనూ మానసిక అలసట దూరమవుతుంది. స్కూల్లో ఎదురైన అనుభవాలను పిల్లలు తల్లిదండ్రులతో పంచుకోవాలనుకుంటారు. వారు చెప్పేది ఓపికగా వింటే వారి మనస్తత్వం తెలుసుకోవచ్చు. ఎలా తీర్చిద్దాలో ఓ అంచనా కూడా వస్తుంది. అలాగే ఇంటి పనుల్లో భాగస్వాములను చేయాలి. దీనివల్ల వారిలో విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. తల్లితో ఎక్కువసేపు గడిపామన్న ఆనందం మిగులుతుంది. ఆటపాటల్లో వారితో భాగస్వాములైతే బంధం బలపడుతుంది. చిన్నారులతో కలిసి పుస్తకాలు చదవడం, పెయింటింగ్స్ వేయడం వంటివి చేయడం వల్ల రిలాక్స్ కావొచ్చు.

ఇల్లు.. ఆఫీసు..

జీవనోపాధి బాధ్యత భర్తది, కుటుంబాన్ని నడిపించే బాధ్యత భార్యది అనే మాట పాతది. ఇప్పుడు మహిళలు అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్నారు. వృత్తి, ఉద్యోగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తూ సత్తాచాటుతున్నారు. దీనికి అదనంగా ఇంటి పనులు సైతం తోడవుతుండడంతో మహిళలు అదనపు భారం, ఒత్తిడితో సతమతమవుతున్నారని పలు సర్వేలు చెబుతున్నాయి. ఇంటి పని, ఆఫీస్ పనులతో తెలియకుండానే ఒత్తిడికి లోనవుతున్నారు. దాదాపు 80 శాతం మంది మహిళలు ఒకేరకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. సమయంలేక కొందరు, నిర్లక్ష్యం వల్ల మరికొందరు టీ టిఫిన్, భోజనాన్ని సకాలంలో తీసుకోలేకపోతున్నారు. దీర్ఘకాలంలో ఇది శారీరక సమస్యలకు దారితీస్తోంది. రక్తహీనత, కాళ్ల, కీళ్లనొప్పులు, బ్యాక్ పెయిన్, బీపీ, షుగర్, ఒత్తిడి వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు.

వేధిస్తున్న ఒత్తిడి భూతం..

మహిళలను వేధిస్తున్న ప్రధాన సమస్య ఒత్తిడి. పదేళ్ల క్రితం వరకు ఉద్యోగం చేసే మహిళలే ఒత్తిడికి గురయ్యేవారు. ఇప్పుడు గృహిణులు కూడా ఒత్తిడికి లోనవుతున్నారు. దీనివల్ల ఎన్నో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పనులు వాయిదావేయడం, తలనొప్పి, నిద్రలేమి, ఇరిటేషన్, అల్సర్లు, షార్ట్ టెంపర్, అప్‌సెట్ కావడం, తరచూ ఏడవడం, సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గడం వంటి సమస్యలు వేధిస్తుంటాయి. పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే.. అర్థరైటిస్, బీపీ, షుగర్, క్యాన్సర్, మోకాళ్ల నొప్పులు, గుండెపోటు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఈ సమస్యలన్నింటి నుంచి బయటపడాలంటే లైఫ్ స్టైల్‌ను పూర్తిగా మార్చుకోవాలి. ఆహార నియమాలు మార్చాలి. నిర్ణీత సమయాల్లో పడుకోవడం, నిద్రపోవడం చేయాలి. నడక, గార్డెనింగ్, ఆటలు, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి. వీలైనంత ఎక్కువ విశ్రాంతి తీసుకోవాలి. ఏడాదికి ఒక్కసారైనా ఫ్యామిలీతో పిక్నిక్‌కు వెళ్లాలి. కుటుంబ సభ్యులంతా ఉత్సాహంగా గడపడం వల్ల మానసికోల్లాసంతోపాటు దగ్గరితనం పెరుగుతుంది.

దంపతుల మధ్య విభేదాలు సహజం..

దంపతులన్నాక అభిప్రాయభేదాలు సహజం. మాటపట్టింపులు రావచ్చు. కానీ తరచూ మీ భాగస్వామి మిమ్మల్ని నిందిస్తూ ఉంటే ఆలోచించాల్సిందే అంటున్నారు నిపుణులు. ఘర్షణలు బంధాన్ని దూరం చేస్తాయి. భాగస్వామి ఏ విషయంలోనూ తరచూ నిందిస్తున్నారో తెలుసుకోవాలంటే వారు చెప్పేది వినాలి. వెంటనే మాట్లాడటానికి ప్రయత్నించకూడదు. వారికి కోపం తగ్గేవరకు శాంతంగా ఉండి నిదానంగా సమస్య వివరిస్తే పరిష్కారం లభిస్తుంది. తరచూ భాగస్వామి నిందిస్తున్నారంటే ఆయనకు బాధకలిగించే పనులేమైనా చేస్తున్నారేమో ఆత్మవిమర్శ చేసుకోవాలి. తప్పు తెలుసుకుని పరిష్కార మార్గం వెతకాలి. తరచూ వాదనలకు దిగడం సరికాదు. దీనివల్ల మానసిక ప్రశాంతత కోల్పోతారు. దాంపత్య జీవితంపైనా ప్రభావం పడుతుంది. మూడో వ్యక్తి జోక్యం ఉండకూడదు. వాగ్వాదానికి దిగడం, కేకలు వేయడం అసలు చేయొద్దు. ఫలితంగా సమస్య మరింత పెద్దదిగా మారుతుంది. మీ భాగస్వామిలో లోపాలుంటే తెలియజేయాలంటే మంచి సమయాన్ని ఎంచుకోండి. ఓ పద్ధతిని పాటించాలి. వారిలోని బలాలను, మంచితనాన్ని ప్రశంసిస్తూనే లోపాలు వివరించాలి. సరిదిద్దుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి. తద్వారా.. గొడవలతోపాటు, ఒత్తిడి తగ్గుతుంది.

ఒత్తిడి కొంతమేర మంచిదే..

వృత్తిపరమైన, వ్యక్తిగత కారణాల రీత్యా ఒత్తిడి ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైంది. ఒత్తిడి శారీరకంగానూ, మానసికంగానూ కృంగదీస్తుంది. కాకపోతే.. ఒత్తిడి కారణంగా నష్టంలేకుండా అది సాధారణ స్థాయిలో ఉన్నప్పుడు మంచి కూడా జరుగుతుందంటున్నారు మానసిక నిపుణులు. నిర్దేశిత సమయంలో ఓ పని పూర్తిచేయాలంటే అందుకు ఏకాగ్రత, శ్రద్ధ అవసరం. అనుకున్న సమయానికి పనిపూర్తిచేయాలంటే మానసికంగా కొత్త ఒత్తిడికి లోనవుతాం. ఫలితంగా పనిమీదే ఎక్కువ దృష్టి కేంద్రీకరిస్తాం. దీంతో సకాలంలో ఆ పని పూర్తి చేయగలుగుతాం. మధ్యస్తమైన ఒత్తిడి జ్ఞాపకశక్తి పెంపొందడానికి ఎంతో దోహదపడుతుందని నిపుణులు అంటున్నారు. అనుకున్న సమయానికి పనిపూర్తిచేశామన్న సంతృప్తి మానసిక ఆనందాన్ని ఇస్తుంది. మానసిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఓ మోస్తరు ఒత్తిడి ఉన్నప్పుడు పని పూర్తిచేసేందుకు కావాల్సిన కొత్త మార్గాలను మెదడు అన్వేషిస్తుంది. ఈ క్రమంలో సృజనాత్మకంగా ఆలోచించే తీరు అలవడుతుంది. రక్తప్రసరణ సక్రమంగా జరిగి గుండె పనితీరు మెరుగుపడటమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

ఇవి ప్రమాదకర లక్షణాలు..

తరచూ అనారోగ్యం పాలవడం. ఏకాగ్రత లోపించడం. నిద్రపట్టకపోవడం, చిరాకు, కోపం, అసహనం, ఒంటినొప్పులు, ఆకలి మందగించడం వంటివి ప్రమాదకర లక్షణాలు. ఇవి తీవ్రస్థాయిలో ఎక్కువకాలం కనిపిస్తే ఒత్తిడి తగ్గించే చర్యలు పాటించడం, దినచర్యలో మార్పులు చేసుకోవడం, మంచి ఆహారం తీసుకోవడం వంటివి చేయాలి. వీటితోనూ పరిస్థితి సాధారణ స్థితికి రాకుంటే.. మానసిక వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.



వీటితో ఉపశమనం..

- ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత మేల్కొనే కంటే ముందే అప్రమత్తం కావడం మంచిది. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి మితాహారం నిర్ణీత సమయాల్లో పూర్తి చేస్తే మంచిది.
- మహిళల్లో రక్తహీనత అధికంగా ఉంటున్నందున ఎక్కువగా బెల్లం వంటకాలు తీసుకోవాలి.
- ఆకుకూరలు అధికంగా తినడం, బీట్‌రూట్‌ను ఆహారంలో భాగంగా మార్చుకోవడం ఎంతో ప్రయోజనకరం. ముఖ్యంగా 40 యేళ్ల దాటిన వారు తప్పనిసరిగా కాయగూరలు, ఆకుకూరలు తీసుకోవాలి.
- సాయంత్రం నాలుగు గంటల సమయంలో తీసుకునే స్నాక్స్‌లో విటమిన్ బి, కాల్షియం అధికంగా ఉండేవిధంగా చూసుకోవాలి.
- పాలు, పెరుగు ఉత్పత్తులు అధికంగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు లభిస్తాయి.
- గర్భిణులు ఉమ్మనీరు తగ్గకుండా ఎక్కువగా నీళ్లు తాగాలి. బాలింతలు కూడా ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలి.
- మంచినీళ్లు తాగడం తగ్గిస్తే నెలసరి ఇబ్బందులు, విరేచనాల సమస్యలు ఉత్పన్నమవుతాయి. బిడ్డకు తగిన పాలు ఇవ్వాలంటే తల్లి సంపూర్ణ ఆహారం తీసుకోవాలి.
- ఆవకాయలు, పచ్చళ్లకు దూరంగా ఉంటే అంత మంచిది. ప్రతిరోజూ పండ్లు తీసుకోవడం అలవాటు చేసుకోవాలి.
- నట్స్, వేరుశనగ ఉండలు, నువ్వుల ఉండలు, సాయంత్రం స్నాక్స్ స్థానంలో తీసుకుంటే శరీరానికి కావాల్సిన ప్రోటీన్లు లభిస్తాయి.
- ఉదయం అల్పాహారంగా ఇడ్లీ తీసుకోవడం మేలు.
- అన్నింటికంటే ముఖ్యంగా తరచూ చేతులు కడుక్కోవాలి.
- మజ్జిగ తాగడం, మసాలా ఆహారానికి వీలైనంత దూరంగా ఉండాలి.

'తాగునీరు విషయంలో జాగ్రత్త వహించాలి'

ఖమ్మంటౌన్: వర్షాకాలంలో తాగునీటి విషయంలో జాగ్రత్త వహించాలని సేవ్‌వాటర్ క్లబ్ సమన్వయకర్త ఆర్.విక్రంరెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. డయేరియా, కలరా, డిసెంట్రీ లాంటి వ్యాధులకు కలుషితనీరే కారణమని తెలిపారు. బోర్లు, పైపులైన్ల ద్వారామంచినీటి ని పొందేవారు వాటిని కాచివడపోయాలని, మంచినీటి పాత్రలు, ఫిల్టర్లు శుభ్రం చేసుకోవాలన్నారు. నాణ్యత పరీక్షా కేంద్రంలో నీటినాణ్యత పరీక్షించుకోవాలని తెలిపారు.

సినిమాలు

- ఆదిత్య — అన్నాబెల్లి
- వినోద — ఫిదా
- సుందర్‌మ్యాక్స్ — ఆనందోబ్రహ్మ
- నర్తకి — లై
- తిరుమల — జయజానకినాయక
- కిన్నెరసాని — గౌతమ్‌నందా
- శ్రీనివాస — నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● ఇంద్ర

- ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
- మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- సాయంత్రం : 4.30, 6.00
- రాత్రి : 11.30, 12.30

● సూపర్ లగ్జరీ

- ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

గణేష్ మండపాల విద్యుత్ ఖర్చు భరిస్తాం

ఉత్సవ మండపాల నిర్వాహకుల సమావేశంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

ఖమ్మంసాంస్కృతికం: ఖమ్మంనగరంలో ఏర్పాటుచేసే గణేష్ నవరాత్రుల మండపాలకు అయ్యే విద్యుత్‌ఖర్చులను పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని నగర ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక వర్తక సంఘంభవన్‌లో జరిఇన స్తంబాద్రి గణేష్ ఉత్సవ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల్లో ఎలాంటి అల్లర్లు లేకుండా శాంతియుత వాతవరణంలో నవరాత్రులు జరపాలని నిర్వాహకులను కోరారు. ట్రాఫిక్‌కు, ప్రజలకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. మండపాల్లో ఏర్పాటుచేసే విద్యుత్‌కు అయ్యే ఖర్చు భరిస్తానని తెలిపారు. స్నేహపూర్వక వాతావర ణంలో నవరాత్రులు జరుపుకోవాలని కోరారు.

ఈకార్యక్ర మంలో ఏసీపీ గణేష్, ఎఎంసీ చైర్మన్ కృష్ణ, మేయర్ పాపాలాల్, ఉత్సవ కమిటీ వినోద్ లాహోటి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అజయ్

పీఎంకేవీవై జిల్లా కోఆర్డినేటర్‌గా రుద్రప్రదీప్

మయూరి సెంటర్: ప్రధానమంత్రి కౌశల్ వికాస్‌యోజన (పీఎంకేవీవై) ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్‌గా జిల్లా కేంద్రానికి చెందిన బీజేపీ నగర అధ్యక్షుడు రుద్రప్రదీప్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయనను నియమిస్తూ శనివారం రాష్ట్ర కోఆర్డినేటర్ పి.శ్రీమన్నారాయణ ఉత్తర్వులు జారీచేశారు. రుద్రప్రదీప్ బీజేపీ పార్టీఅభ్యున్నతికి కృషి చేస్తూ గత ఎనిమిదేళ్లుగా పార్టీకోసం కృషిచేస్తున్న ఆయనసేవలను గుర్తించి నియమించడం పట్లపలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. తన కృషిగుర్తించి తనకు జిల్లా కో ఆర్డినేటర్ పదవి ఇవ్వడంపట్ల ఆయన జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రదీప్ నియామకం పట్ల జిల్లాఅధ్యక్షుడు సన్నె ఉదయ్‌ప్రతాప్, రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, దుర్గారావు, నరేష్, బండి సాంబయ్య, జిల్లా ఇన్‌చార్జి యాదగిరి రెడ్డి, తదితరులు హర్షం తెలిపారు.

'గురుకుల విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించాలి'

బైపాస్‌రోడ్డు: ఉమ్మడి జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక రీజనల్ కో ఆర్డినేటర్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ఏర్పాటైన సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి అద్దెభవనాల్లో నడుస్తున్న గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు తాగునీరు, వాడుక నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. సీజనల్ ప్రబలుతున్న నేపథ్యంలో వెంటనే హెల్త్‌చెకప్‌లు, క్యాంపులు నిర్వహించి దోమతెరలు పంపిణీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిహెచ్. రమేష్, హేమంత్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవాని, రమ్య, సాగర్, శ్రావణి, సాయిప్రియ, లక్ష్మి, శ్రావణి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఖమ్మం ఎడ్యుకేషన్: జిల్లాలోని ఎస్సీ గురుకులాల్లోని సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నగరంలోని రీజనల్ కో ఆర్డినేటర్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని పర్మినెంట్ టీచర్లను నియమించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సంఘ నేతలు రమేష్, రేవంత్, భవానీ తదితరులు పాల్గొన్నారు.



ధర్నాచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రేషన్‌డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

డివిజన్ సమావేశంలో డీలర్ల డిమాండ్

ఖమ్మం కలెక్టరేట్: రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్లమురళి, బానోతు వెంకన్న, ఎస్కే జానిమియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జూబ్లిపురలో సంఘం కార్యాలయంలో డివిజన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ డీలర్లకు ఆరోగ్యకార్డులు అందించాలని, గోదాముల నుంచి వచ్చే సరుకులను వేబ్రిడ్జి ద్వారా అందివ్వాలని కోరారు. అనం తరం ఖమ్మం రెవెన్యూ డివిజన్ స్థాయి డీలర్ల కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం ఇలా :

ఖమ్మం రెవెన్యూ డివిజన్ రేషన్‌డీలర్ల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా వంకాయలపాటి లచ్చయ్య, గౌరవ అధ్యక్షునిగా భాగం మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల ముత్తయ్య, టి.లింగయ్య, కోశాధికారిగా పసుమర్తి సత్యంను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సరాబు శ్రీనివాసరావు, అబ్దుల్ మతీన్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు జిల్లా నాయకులు మోటమర్రి చంద్రశేఖర్‌రావు అభినందించారు.

పాండురంగాపురం ముదిరాజ్ కమిటీ ఎన్నిక



డేగల ఉపేందర్

కమాన్‌బజార్: నగరంలోని పాండురంగాపురం ముదిరాజ్ కమిటీ శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డేగల ఉపేందర్, కార్యదర్శిగా బోయిన సురేష్, గౌరవాధ్యక్షుడిగా అంకిరెడ్డి లింగయ్య, గౌరవ సలహాదారుడిగా శీలం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా తోట సుధాకర్, సహాయ కార్యదర్శిగా రావుల వెంకన్న, కోశాధికారిగా శీలం మురళీ, సభ్యులుగా గామాస రామారావు, యల్లయ్య, తూటుపల్లి రమేష్, పాపయ్య, వీరబాబు, వెంకన్న, హనుమంతరావు, కొండల్, ఉపేందర్, కిషోర్‌లను ఎన్నుకున్నారు.



బోయిన సురేష్

'మెగా లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి'

మధిర టౌన్: జాతీయ మెగా లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని ఖమ్మంజిల్లా న్యాయసేవ విభాగం జిల్లా కార్యదర్శి, జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వినోద్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన మధిర మున్సిఫ్‌కోర్టు భవనాన్ని సందర్శించి పరిశీలించారు. వర్షాకాలం వస్తే కోర్టు గదుల్లోకి చెమ్మదిగుతుందని, వర్షపునీరు పడుతోందని మధిర మెజిస్ట్రేట్ రాజేష్, న్యాయవాదులు జడ్జి దృష్టికి తీసుకువచ్చారు. నూతన కోర్టు భవన నిర్మాణంకోసం తాను హైకోర్టుకు సిఫారసు చేయనున్నట్టు తెలిపారు. అనంతరం మధిర కోర్టు పరిధిలోని పోలీసు అధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9న జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేందుకు కృషిచేయాలని కోరారు. పోలీసులు, న్యాయవాదులు కక్షిదారులకు జాతీయ లోక్‌అదాలత్ వల్ల కలిగే లాభాలను వివరించి రాజీపడేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీకాంత్, బార్ అధ్యక్షుడు వాసంశెట్టి కోటేశ్వరరావు, న్యాయవాదులు దేవరపల్లి సుబ్రహ్మణ్యం, చావలి రామరాజు, ఈవీ.ప్రభాకర్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

రఘునాథపాలెం: మండలంలోని గడ్డికుంట తండాకు చెందిన మాళోత్ బుచ్చిరాములు (55) రోడ్డు ప్రమాదానికి గురై శనివారం మృతిచెందిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆదివారం మృతుడి భార్య కమిలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేశారు. బుచ్చిరాములు అతడి కొడుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని ఆటో ఢీకొట్టడంతో బుచ్చిరాములుకు తీవ్రగాయాలయ్యాయి. ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

దళారుల బెడద తొలగేనా?

- రైతు బజార్లకు దళారుల బెడద
- అక్టోబరులో ముగియనున్న దుకాణాలగడువు
- అధికారులు దృష్టిసారించాలంటున్నరైతులు

ఖమ్మంస్పోర్ట్స్: ఖమ్మంనగరంలోని రైతు బజార్లకు దళారుల బెడద ఇక నైనా తగ్గేనా అనేసందేహం నెలకొంది. కొన్నేళ్లుగా ఖమ్మం జిల్లా ఏర్పాటుచేసిన రైతుబజార్లలో దళారులు పాగా వేసి తమ స్రామాజ్యాన్ని ఏకంగా ఏర్పాటుచేసుకున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తొన్నాయి. దళారీల వ్యవస్థ వల్ల అటురైతుల ఇటు వినియోగదారులకు తీవ్ర నష్టం జరుగుతోంది. ఆకుకూరలు, కూరగాయలను పెద్దమొత్తంలో కొనుగోలు చేసి దళారులు వాటిని వారు ఏర్పాటుచేసిన వ్యక్తుల చేత రైతుబజార్‌లోని దుకాణాల్లో అమ్మకాలు జరుపుతున్నారు. ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. వీరి దుకాణాలు ఎక్కువగా ఉండడం, సొంత పెత్తందారీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడంవల్ల రైతులుతెచ్చుకొన్న కూరగాయలు, ఆకుకూరలు అమ్మే పరిస్థితులు సైతంలేక బయట చిల్లరగానే తక్కువ ధరకు అమ్ముకొని వెళుతున్నారు. వినియోగదారులు మార్కెట్‌లో ఈ దళారుల దుకాణాల్లో ఉన్న కూరగాయలను తమకు ఇష్టం వచ్చిన రేట్లకు అమ్మకాలు జరుపుతు కొనుగోలుదారుల నడ్డివిరుస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. రైతులు తక్కువ ఉన్నం దున రైతుబజార్లలో దళారులరాజ్యం ఏలుతుందని తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అటు అధికారులు కూడా ఏమాత్రం దళారివ్యవస్థను నిర్మూలించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాల్లో దళారులుపాగావేసి కొనుగోలుదారుల సంచులకు చిల్లులు పెడతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్టోబర్‌లో ముగియనున్న గడువు

రైతుబజార్లలో ప్రస్తుతం డ్వాక్రా గ్రూపులకు కేటాయించిన దుకానాల గడువు అక్టోబర నెలతో ముగియనుంది. అనంతరం నవంబర్ నెలలో కొత్తగా నోటిఫికేషన్ జారీ చేసి నూతన దుకాణాలను కేటాయించనున్నారు. ప్రస్తుతం రైతుబజార్‌లో రైతుల కంటే ఎక్కువగా దళారులుఉండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ సారైనా డ్వాక్రా గ్రూపుల వారికి దుకాణాలు కేటాయిస్తే ఆదుకాణాలను వారే స్వయంగా నడుపుకునేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కొంత మంది దళారులు రాజకీయ నాయకులు పైరవీలతో దుకాణాలను పొందుతున్నారని అందువల్ల అసలు లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని సహాయ సంఘాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఖమ్మం బస్టాండ్ సమీపంలోని రైతుబజార్

లక్షలు పలుకుతున్న దుకాణాలు

రైతుబజార్లలో దుకాణాలు కేటాయిస్తే ప్రభ్తువ జీవో ప్రకారం మూడేళ్ల కాలపరిమితి ఉంటుంది. కొంతమంది దళారులు దానిని ఆసరగా చేసుకునిడ్వాక్రా గ్రూపులకు కేటాయించిన దుకాణాలకు డబ్బు ఆశచూపి దుకాణాలు నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో దుకాణానికి సుమారు రూ.లక్షా50వేలకు పైబడే దళారులు చేజిక్కించుకుంటున్నట్టు ఉందని బాహటంగానే చర్చించుకొంటున్నారు. సంబంధిత డ్వాక్రా గ్రూపు లీడర్‌కు తెలియకుండా మిగతా సభ్యులకు డబ్బు ఇచ్చి దుకాణాలను కొనుగోలు చేస్తున్నారని కొంతమంది డ్వాక్రా లీడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దృష్టి సారించాలంటున్న రైతులు

రైతుబజార్ల నిర్వహణపై అధికారులు ఇంత జరుగుతున్నా ఏమాత్రం పట్టించుకోవడంలేదని అటురైతులు, ఇటు వినియోగదారులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. ఎవరికైతే దుకాణం కేటాయించారో వారే ఆదుకాణాన్ని నిర్వహిస్తున్నారా అనే అంశాలను అధికారులు పరిశీలించాలని రైతులు కోరుతున్నారు.

దోమలబారిన పడకుండా జాగ్రత్తపడాలి

- ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

ఖమ్మంఎడ్యుకేషన్: ప్రజలు ఎవరుకూడా దోమలబారిన పడవద్దని, ఇందుకోసం ప్రతీఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ సూచించారు. శనివా రం ప్రపంచ దోమలనివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక మామిళ్లగూడెంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలంతా ప్రస్తుత సీజన్ గడిచేవరకు పరిశుభ్రతకు, పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, రోగాలబారిని పడకుండా కాపాడుకోవాలని అన్నారు. అధికారులు, వైద్యసిబ్బంది కూడా ఈ విషయంపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాపాలాల్, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అజయ్

సమస్యలు పరిష్కరించాలని సీపీఐ వినతి

మయూరి సెంటర్: నగరంలో ప్రజలకు కలుషితమైన నీరు అందుతున్నా పట్టించుకోవడంలేదని స్వచ్ఛమైన నీటిని అందించాలని వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరగుపరచాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నగర మేయర్ పాపాలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండీసలాం మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల వేసిన రహదారులు అధ్వానంగా మారాయని ప్రభుత్వం చిత్త శుద్ధితో ఏపనిచేయడంలేదని ఆరోపించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెత్త, మురుగునీటిలో దోమలు చేరి ప్రజలుఇబ్బందులు పడుతున్నారని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివారెడ్డి, నూనెశశిధర్, సైదా, వీరన్న, రహమాన్, సురేష్‌రెడ్డి, సంజీవరావు పాల్గొన్నారు.



మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బాటసారులూ.. జరభద్రం..

వర్షానికి ధ్వంసమైన రహదారులు.. ప్రయాణికులకు ప్రాణసంకటం



ఖమ్మం టౌన్: గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఖమ్మం బైపాస్‌రోడ్డులోని ఎన్టీఆర్‌మార్గ్ వద్ద అలాగే బైపాస్ రోడ్డులో రహదారి గుంతలు పడటంతో ప్రమాదంగా మారింది. ఎన్‌టీఆర్ మార్గ్‌లో కార్పొరేషన్ అధికారులు సర్కిల్ నిర్మించారు. నాలుగు ప్రధాన రహదారుల ద్వారా వచ్చే వాహనాలు ఈ సర్కిల్ వద్దే కలుస్తాయి. దీంతో సర్కిల్ వద్ద రహదారులు వాహనాలతో విపరీతమైన రద్దీగా ఉంటాయి. వర్షంతో ఈ రహదారుల మధ్యపెద్దపెద్ద గుంతలుపడటం ప్రమాదకరంగా మారింది. రాత్రి వేళల్లో గుంతలు కనబడకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అలాగే ఈ సర్కిల్ నుంచి వైరా వైపు వెళ్లే బైపాస్‌రోడ్డుపై కూడా గుంతలు పడటం ప్రమాదకరంగా మారింది. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



ధ్వంసమైన బైపాస్‌రోడ్డు



ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రోడ్డు దుస్థితి



రోడ్డు దెబ్బతినడంతో ఏర్పడిన గుంతలు



రోడ్డుదుస్థితి.. ఆపై ట్రాఫిక్ రద్దీ..

30న నగర పాలక సంస్థ పాలకవర్గ సమావేశం

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం నగర పాలక సంస్థ పాలకవర్గ సమావేశం ఈ నెల 30న సమావేశ మందిరంలో నిర్వహించనున్నారు. నాలుగు నెలల అనంతరం ఈ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈసారి పాలకవర్గ సమావేశంలో ఎల్‌ఆర్‌ఎస్ నిధుల వినియోగంపై తీర్మానంచేసే అవకాశం ఉంది. ప్లాట్లు, అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణ ద్వారా ఖమ్మం నగర పాలక సంస్థకు రూ. 54 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సొమ్మును విలీన పంచాయతీల అభి వృద్ధికి ఖర్చు చేసేందుకు అనుమతి కోరుతూ నగర పాలక సంస్థ అధికారులు ఇటీవలనే మునిసిపల్ శాఖ రాష్ట్ర కమిషనర్‌కు లేఖ రాశారు. రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కూడా ఈ నిధుల వినియోగంపై గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఎల్ ఆర్‌ఎస్ నిధుల వినియోగంపై పాలక వర్గ సమావేశంలో కీలకమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

పశువైద్యశాలల ప్రారంభంలో నిర్లక్ష్యం వీడాలి: సీపీఎం

బైపాస్‌రోడ్డు: టేకులపల్లిలో ఉన్న ప్రభుత్వ పశువైద్య శాలను ప్రారంభించడంలో నెలల తరబడి పశువైద్యశాఖ అధికారుల నిర్లక్ష్యం తగదని హవేలీ సీపీఎం కార్యదర్శి వాసిరెడ్డి మల్లికార్జునరావు ఒక ప్రకటనలో విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు మూగజీవాల రక్షణకు కార్యాదృష్టితో తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

బంగారు తెలంగాణ సాధనలో

రెవెన్యూ ఉద్యోగులు బలిపశువులు

● వీఆర్వోల సమావేశంలో నాయకులు

ఖమ్మం కలెక్టరేట్: బంగారు తెలంగాణ సాధనలో రెవెన్యూ ఉద్యోగులు బలిపశువులు అవుతున్నారని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు ఆరోపించారు. శనివారం ఖమ్మంలోని టీటీడీసీలో ఆ సంఘం డివిజన్ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సున్నం రామారావు, షేక్‌నాగుల్‌మీరా అధ్యక్షత వహించారు. ఈ సభకు హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్‌రావు మాట్లాడుతూ సమయపాలన లేకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలను రెవెన్యూ అధికారులు అమలుచేస్తున్నా వారిపై చర్యలకు పాల్పడడం అనైతికమన్నారు. వీఆర్వోలను రెవెన్యూ ఉద్యోగులను ప్రజల సమక్షంలో పలుచనచేసి మాట్లాడడంతో వారి ఆత్మాభిమానం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖను నిర్వీర్యం చేసేందుకు కూడా కుట్రజరుగుతోందని దీన్ని రెవెన్యూ శాఖలోని అన్ని సంఘాల ఐక్యతతో వ్యవస్థను కాపాడుకొనేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను చేశారు. వీఆర్వోలను, వీఆర్ఏలను రెవెన్యూ వ్యవస్థలోనే కొనసాగించాలని, గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని వీఆర్వోలపై భౌతికదాడులను నివారించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో షేక్‌నాగుల్‌మీరా, జానిమియా, బాస్కర్, చిట్టిమళ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు



సమావేశానికి హాజరైన వీఆర్వోలు

డంపర్ ప్లేసర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్

ఖమ్మంకార్పొరేషన్: ఖమ్మం నగరపాలక సంస్థ నూతనంగా కొనుగోలు చేసిన డంపర్ ప్లేసర్, డంపర్ బిన్‌లను ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ నగరమేయర్ డాక్టర్ పాపాలాల్ శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు నగరంలో పారిశుధ్యానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. అందుకే సుమారు రూ.52లక్షల వ్యయంతో డంపర్‌ప్లేసర్, డంపర్‌బిన్ లను కొనుగోలు చేశామన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో డంపర్‌బిన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. బిన్స్‌లో చెత్తనిండ గానే ప్లేసర్ యంత్రం బిన్‌నుంచి చెత్తనుతీసు కొని బిన్‌ను అదేస్థానంలో ఉంచుతుందన్నారు. హైదరాబాదులో మాత్రమే పారిశుధ్య నిర్వాహణలో ఈ యంత్రాలను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అదే పద్ధతిని ప్రస్తుతం నగరంలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కమి షనర్ బి.శ్రీనివాస్, ఎంఈ రంజిత్, శానిటరి ఇన్స్‌పెక్టర్లు శంకర్, ముర్తుజా, ఏసీపీ రాంచందర్, కార్పొరేటర్లు చావానారాయణరావు, కమర్తపు మురళి, మచ్చా నరేందర్, నాగండ్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.



డంపర్ ప్లేసర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, మేయర్

మహిళలను కించపరిచే వ్యాఖ్యలను విరమించుకోవాలి: పీవోడబ్ల్యూ

బైపాస్‌రోడ్డు: సంక్షేమానికే మద్యం ఆదాయం ఖర్చు రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికే ఖర్చు చేస్తామని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీ ప్రసాద్ మాట్లాడటం మహిళలను కించపరిచేలా ఉన్నాయని, వెంటనే మద్యం షాపులను ఎత్తివేసి తన మాటలను వెనక్కు తీసుకోవాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సిహెచ్. శిరోమణి, సహాయ కార్యదర్శి ఝాన్సీ డిమాండ్ చేశారు. నగరంలోని స్థానిక కార్యాలయంలో శనివారం జరిగిన మహిళా సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో మద్యం సేవించి వేలాది కుటుంబాలు రోడ్డునపడి అనాథలుగా బతుకుతున్నారని, మద్యం ద్వారా ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తున్నామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. ఒకవైపు సుప్రీం కోర్టు జాతీయ రహదారుల వెంట ఉన్న వైన్స్, బార్ షాపులను ఎత్తివేయాలని అంటే ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మద్యాన్ని ఆదాయ వనరుగా చూపడం సిగ్గుచేటని వారు పేర్కొన్నారు. ప్రజాసంక్షేమాన్ని గురించి పాలకులు ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు.

దోమల నివారణతోనే వ్యాధులకు అడ్డుకట్ట

జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత

ఖమ్మం ఎడ్యుకేషన్: దోమల్ని నిర్మూలించడం ద్వారానే వివిధరకాల వ్యాధులను అరికట్టడం సాధ్యమవుతుందని జిల్లాపరిషత్‌చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినం సందర్భం గా స్థానిక నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల్ని తెలిపారు. నీరునిల్వ లేకుండా చూడాలన్నారు. బోధకాలు, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గంబూషియా చేపలద్వారా పలు దోమల్ని నిర్మూలించడంపై లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. ఈకార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి డా.రాం బాబు, జిల్లా సైన్స్ అధికారి సైదులు, యుఎంఎస్, కేఎంసీ శానిటేషన్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కవిత

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	50
వంకాయ	34
బెండకాయ	30
పచ్చిమిర్చి	34
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	15
దొండకాయ	30
పొట్లకాయ	24
దోసకాయ	34
చిక్కుడు	54
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	34
ములక్కాయ(1)	5
ఆలుగడ్డ	16
చామగడ్డ	34
క్యారెట్	54
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	60
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	35

- ఖమ్మం స్పోర్ట్స్

24న పీడీఎస్‌యూ 'చలో ఆర్ఎం కార్యాలయం'



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

బైపాస్‌రోడ్డు: విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్‌ల సంఖ్య పెంచాలని పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 21న ఆర్ఎం కార్యాలయం, బస్‌డిపోల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు ఎం. సురేష్, కార్యదర్శి ఆజాద్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానిక నయాబజార్ జూనియర్ కళాశాలలో శనివారం చలో ఆర్ఎం పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేల కోట్ల ప్రజాధనాన్ని గుడులు, గోపురాల పేరుతో ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మహి, నాయకులు వర్ధన్, ఉమ పాల్గొన్నారు.

జలాంజనేయ స్వామి ఆలయంలో పూజలు



జలాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అజయ్

ఖమ్మం సాంస్కృతికం: స్థానిక జలాంజనేయస్వామి ఆలయంలో నగర ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా పూజలు జరిపించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నేడు శాంతి కల్యాణం:

స్థానిక గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి శాంతికళ్యాణం జరుపుతున్నట్లు ఆలయ చైర్మన్ ఆకుల సతీష్ తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

13

వీఆర్వోల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఉపేందర్



నేలకొండపల్లి: గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం ఖమ్మం డివిజన్ ఉపాధ్యక్షుడిగా నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం వీఆర్వో అంగోతు ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు శనివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఈఎన్నిక జరిగింది. ఉపేందర్ ఎన్నిక పట్ల వీఆర్వోలు పాపారావు, షేక్.జానిమియా, భాస్కర్, అర్జున్, ఆదిబాబు, నన్నే సాహెబ్, లతీఫ్, నర్సింహారావు తదితరులు హర్షం ప్రకటించారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలి

ట్రైనీ కలెక్టర్ హనుమంతుకొడంబా

తిరుమలాయపాలెం: పారిశుధ్య నిర్వహణకు ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని ట్రైనీ కలెక్టర్ హనుమంతుకొడంబా కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, సర్పంచ్‌లు, ఐకేపీసిబ్బంది, గ్రామ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతిఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణాలు చేపట్టి బహిరంగ మల, విసర్జన రహితమండలంగా తయారు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణంలో రాష్ట్రస్థాయిలో జిల్లా తొమ్మిదోస్థానంలో ఉందన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.12వేలు ఆర్థికసహాయం అందిస్తుందని అలాగే తక్కువ ఖర్చుతో ఇసుకను రవాణ చేస్తుందన్నారు. పెండింగ్ బిల్లులు నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. అక్టోబర్ రెండునాటికి మండలంలో 6,503 మరుగుదొడ్లు నిర్మించాలనే లక్ష్యంతో పనిచేయాలన్నారు. మండలంలో ప్రతిరోజు 150 మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.ఈకార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏపీడీ మురళీదరరావు, ఎంపీపీ అశోక్, ఎంపీడీవో వెంకటపతిరాజు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు జియావుద్దీన్, సర్పంచ్‌లు బెల్లం శ్రీను, బోడపట్ల నర్సయ్య, సుజాత, అంగడి వీరస్వామి, ఈవోఆర్‌డీ భవాని, కార్యదర్శులు బానోతుబాలాజీ, ధనలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, రత్నకుమారి, వార్డుసభ్యులు వెంకన్న, కొమ్ము శ్రీను పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు



మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్

ఉపాధి బకాయి బిల్లులు చెల్లించాలి

● వ్యకాస డిమాండ్

ఖమ్మంరూరల్: ఉపాధి పెండింగ్‌బిల్లులు చెల్లించాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.సంగయ్య డిమాండ్ చేశారు. మండలంలోనివరంగల్‌క్రాస్‌రోడ్డులోని సంఘం కార్యాలయంలో సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం వి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సంగయ్య మాట్లాడుతూ ఉపాధికూలీలకు ఐదునెలలపెండింగ్‌బిల్లులు బకాయి ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నండ్రప్రసాద్, వీరస్వామి, వెంకయ్య, ఐతగాని వెంకటేశ్వర్లు, సాల్వె వెంకటేశ్వర్లు, వెంకన్న, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు ఆధార్, బ్యాంకు ఖాతా నకళ్లు ఇవ్వాలి

ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి: ఉపాధిహామీ కూలీలు, తమ కూలీ డబ్బు సత్వర చెల్లింపులకు సంబంధించిన ఆధార్ లింకు బ్యాంకు ఖాతా కోసం వెంటనే సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్‌ను కలిసి వివరాలు తెలుసుకోవాలని ఎంపీడీవో శీనివాసరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు. ప్రతి కూలీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, జాబ్‌కార్డు జిరాక్స్‌లతో పాటు లింక్ దరఖాస్తు ఫీల్డ్ అసిస్టెంట్‌కు రెండు రోజుల్లో అందచేయాలని కోరారు. నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, పారిశుధ్యంపై చర్చించటానికి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు తప్పని సరిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి ప్రకటనలో కోరారు,

తుమ్మలను కలిసిన టీఆర్ఎస్ నాయకులు



మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో టీఆర్ఎస్ నాయకులు

నేలకొండపల్లి: మండల టీఆర్ఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో కలిశారు. మంత్రి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ముజ్జుగూడేనికి చెందిన వేగినాటి లక్ష్మీనర్సయ్య, మండ్రాజుపల్లి కొత్తూరుకు చెందిన నర్రా పూర్ణచందర్‌రావు, అనాసాగరంకు చెందిన మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, సుర్దేపల్లికి చెందిన కడియాల శ్రీనివాసరావులు మంత్రి తుమ్మలను కలిసిన వారిలో ఉన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

ఆర్‌సీవో పుల్లయ్య

ఖమ్మంరూరల్: మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని ఆరీసీవో పుల్లయ్య అన్నారు. మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులోని తెలంగాణ సోషల్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుల్లయ్య మాట్లాడుతు మహిళలు చదువుకుని అన్నిరంగాల్లో ముందుండాలన్నారు. ఇల్లాలి చదవు ఇంటికి వెలుగు అని ఒక మహిళ చదువుకుంటే ఆకుటుంబం మొత్తం అక్షరాస్యతతో వెలుగొందుతుందన్నారు. ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో షీటీం సీఐ అంజలి, డీసీవో శారద, కొత్తగూడెం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, లక్ష్మయ్య, చిరంజీవి, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుల్లయ్య

చెరువులకు జలకళ..



నిండుకుండలా నేలకొండపల్లి పెద్దచెరువు

నేలకొండపల్లి: రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండలంలోని చెరువులు జలకళను సంతరించుకున్నాయి. నేలకొండపల్లి పెద్దచెరువు(బాల సముద్రం), చెర్వుమాధారం షాజీదా చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. చెరువుల కింద రైతులు పొలాల్లో నాట్లు వేస్తున్నారు. పత్తి రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి నారాయణరావు చెప్పారు.పత్తిచేలల్లో నీళ్ల నిల్వఉంటే బయటకు పంపాలన్నారు. వేరుకుళ్ల తెగులు ఆశించే ప్రమాదముందని, ముందు జా గ్రత్తచర్యగా వ్యవసాయ సిబ్బంది సలహాలతో మందను పిచికారీ చేసుకోవాలని చెప్పారు.

ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

నేలకొండపల్లి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల ఫొటో, వీడియోగ్రాఫర్లు నేలకొండపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఫొటో, వీడియోగ్రాఫర్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘం నాయకులు ఫొటో, వీడియోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్, సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు దండా శ్రీనివాసరావు, కందికొం డ శ్రీనివాసరావు, రాజు, పద్మారావు, ఉపేందర్, దండా వెంకట్, వెంకటేశ్వర్లు, ఉపేంద్ర, రేణు, చారి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం శనివారం తిరుమలాయపాలెంలో ఫొటో, వీడియోగ్రాఫర్ల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కెమేరా సృష్టికర్త శ్రీలూయిస్ డాగరే చిత్రపటానికి పూలమాలువేసి నివాళులర్పించారు. అలాగే కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచారు. ఖమ్మంలో జరిగిన వేడుకల్లోఫొటోగ్రాఫర్లు రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు ఎల్.ప్రవీణ్‌కుమార్, కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు సురేష్, సహాయ కార్యదర్శి బోడపట్ల సతీష్, నాయకులు రవ్వల ఉపేందర్, కిషోర్, ప్రభాకర్, మోహిద్దీన్, రాము, విజయ్, శ్రీను పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో ఫొటోగ్రాఫర్ల ర్యాలీ



తిరుమలాయపాలెంలో లూయిస్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం